https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే చాటింపు

సారథ్యంలో

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 40 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ మంగళవారం,నవంబర్,10, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



తెలంగాణలో జనగణన-2027 తేదీలు ఖరారు..

జనవరి 25 నుంచి ఇంటింటి సర్వే



హైదరాబాద్, నవంబర్ 09: రాష్ట్రంలో జనగణన -2027కు తెలంగాణ ప్రభుత్వం తేదీలు ఖరారు చేసింది. అందుకు సంబంధించిన జీఓ ఎంఎస్ నెం.155ను సోమవారం ప్రభుత్వం జారీ చేసింది. జనవరి 25వ తేదీ నుంచి ఇంటింటి జనాభా లెక్కల సేకరణ చేపడతారు. ఫిబ్రవరి 28 వరకు ఈ జనగణన ప్రక్రియ కొనసాగుతోంది. అయితే జనవరి 10 నుంచి 24వ తేదీ వరకు స్వీయ జనగణనకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజలే స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు ఈ వెసులుబాటు కల్పించింది. ఇక మార్చి 1 నుంచి 5వ తేదీ వరకు రివిజనల్ రౌండ్ చేపట్టనుంది. 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలు ప్రామాణిక తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ గెజిట్‌లో ప్రభుత్వం పున: ప్రచురించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

కరీంనగర్‌లో రూ.4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన




,నవంబర్,09 : కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంప్ యార్డ్ అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని, దీనిపై ఎవరూ అనవసర వివాదాలు చేయవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు కొందరు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లను భయపెడితే పనులు కావని, కరీంనగర్ పేరును సర్వనాశనం చేయాలని చూసే నీచ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు ఊరుకోరని, పనులను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య ఇప్పటిది కాదని, దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజా సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం..

చిన్నారి సహా ఆరుగురు సజీవదహనం.!

ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో హృదయవిదారక విషాదం



లక్నో,నవంబర్,09 : ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో హృదయ విదారక విషాదం చోటుచేసుకుంది. మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టడంతో ఒక్కసారి గా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే కారు పూర్తిగా దగ్ధమైపోవడంతో, లోపల ఉన్నవారు బయటపడే అవకాశం లేక అక్కడికక్కడే సజీవదహ నమయ్యారు. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉండటం తీవ్ర కలకలం రేపింది. పానిపట్-ఖతిమా జాతీయ రహదారిపై జాగేహేడి సమీపంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఘోరంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనంలో భారీగా మంటలు చెలరేగి, చూస్తుండగానే కారు మొత్తానికి వేగంగా వ్యాపించాయి. మంటలు ఒక్కసారిగా చుట్టు ముట్టడంతో లోపల ఉన్న ప్రయాణికులకు బయటకు వచ్చే సమయం కూడా చిక్కలేదు. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు మంటల్లో చిక్కుకుని ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. తీవ్రమైన మంటల ధాటికి వాహనంలోని వారు పూర్తిగా అస్థిపంజరంలా మారిపో యారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉన్న ఆరుగురి మృతదేహాలను వెలికితీసి, పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతుల వివరాలను సేకరిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

పదేళ్లలోనే పెను మార్పు..

భారత్‌పై ప్రపంచ బ్యాంకు ప్రశంసలు



న్యూఢిల్లీ,నవంబర్,09 : భారత్‌లో గత దశాబ్ద కాలంలో పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రపంచ బ్యాంకు ప్రశంసించింది. ఈ విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు భారత్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవచ్చని ఓ నివేదిక వెల్లడించింది. 2011లో దేశంలో అత్యంత పేదరికంలో ఉన్నవారి సంఖ్య 27.1 శాతంగా ఉండగా.. 2023 నాటికి అది 2.6 శాతానికి తగ్గినట్లు ప్రపంచ బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. 'ది బిజినెస్ స్టాండర్డ్' ప్రచురించిన నివేదిక ప్రకారం.. భారత్ దాదాపు 49.6 కోట్ల మందిని తీవ్ర పేదరికం నుంచి బయటపడేసింది. అమెరికా, రష్యా దేశాల మొత్తం జనాభా కంటే ఇది ఎక్కువ. ప్రపంచంలో పేదరికం అత్యంత వేగంగా తగ్గిన దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందని నివేదిక పేర్కొంది. రోజుకు 4.2 డాలర్ల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకునే దిగువ మధ్య ఆదాయ దేశాల పేదరిక ప్రమాణం ప్రకారం కూడా భారత్‌లో పేదరికం 2011లో 57.7 శాతం ఉండగా.. 2023 నాటికి 16.1 శాతానికి తగ్గింది. అయితే పేదరికాన్ని కొలిచే విధానాల్లో వచ్చిన మార్పులు కూడా ఈ గణాంకాలపై కొంత ప్రభావం చూపి ఉండొచ్చని ప్రపంచ బ్యాంకు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా పేదరికం తగ్గుదల ఒకేలా లేదని నివేదిక తెలిపింది. ఉత్తరప్రదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్ వరకు ఉన్న ప్రాంతంలోనే దేశంలోని పేదల్లో 57 శాతం మంది నివసిస్తున్నట్లు వెల్లడించింది. పేదరికం తగ్గడానికి ప్రధానంగా ఆర్థిక వృద్ధి, వినియోగం పెరగడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం, సామాజిక భద్రతా పథకాలు దోహదపడ్డాయని నివేదిక వివరించింది. 2022-25 మధ్య భారత్ సగటున ఏటా 7 శాతానికి పైగా ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. 2015లో 1.24 లక్షల కోట్ల డాలర్లుగా ఉన్న కుటుంబాల ఖర్చు 2025 నాటికి 2.24 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడం కూడా పేదరికం తగ్గుదలకు తోడ్పడింది. 2014-24 మధ్య దేశంలో 17 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించినట్లు నివేదిక పేర్కొంది. సగటున ఏటా 1.7 కోట్ల ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగిత రేటు 2015లో 7.6 శాతంగా ఉండగా.. 2025 నాటికి 4.2 శాతానికి తగ్గింది.

వందేళ్ల ప్రస్థానంలో స్వార్థం లేని

'స్వయంసేవకులే' ఆర్ఎస్ఎస్‌కు గుర్తింపు

-మోహన్ భాగవత్



న్యూఢిల్లీ,నవంబర్,09 : వందేళ్ల ప్రస్థానంలో స్వార్థం లేని 'స్వయంసేవకులే' ఆర్ఎస్ఎస్‌కు అసలైన గుర్తింపు అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భాగవత్యా ఖ్యానించారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ శ్రేయస్సు కోసమే పనిచేసేవారే ప్రచారకులని పేర్కొన్నారు. సోమవారం నాగ్‌పూర్ నాగరిక్ సహకారి బ్యాంక్ నూతన ఆడిటోరియాన్ని మోహన్ భగవత్ ప్రారంభించి, ప్రసంగించారు. 1930లలో ఆర్ఎస్ఎస్‌పై తొలి నిషేధ యత్నం నాటి ఆసక్తికర ఘట్టాన్ని ఈ సందర్భంగా మోహన్ భగవత్ గుర్తుచేశారు. నాటి రోజుల్లో ఆర్ఎస్ఎస్‌ను సమర్థించే స్వయంసేవకులు, భావజాల మద్దతుదారులు గానీ సెంట్రల్ ప్రావిన్స్ అసెంబ్లీలో లేరని చెప్పుకొచ్చారు. ఆర్ఎస్ఎస్‌పై తొలి నిషేధయత్నం జరిగినప్పుడు సభలో మద్దతు తెలిపిన ఏకైక వ్యక్తి ఇబ్రహీం అని ప్రస్తావించారు. ఆర్ఎస్ఎస్ మతతత్వ సంస్థ కాదని, నిషేధించవద్దని నాటి సెంట్రల్ ప్రావిన్స్ అసెంబ్లీలో ఇబ్రహీం వాదించారని మోహన్ భగవత్ పేర్కొన్నారు.

డాలర్‌పై రూపాయి జోరు..

ఒక్కరోజే 25 పైసలు బలోపేతం!



అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ పెరిగింది. సోమ వారం ఉదయం ట్రేడింగ్‌లో 25 పైసలు లాభపడి 93.68 స్థాయికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడం, విదేశీ పెట్టుబడుల ప్రవాహం మెరుగుపడటం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గవచ్చన్న ఆశలు రూపాయికి అండగా నిలిచాయి. గత వారం కూడా రూపాయి బలమైన ప్రదర్శన కనబరిచింది. 2026లోనే అత్యుత్తమ వారపు లాభాన్ని నమోదు చేస్తూ దాదాపు ఒక శాతం పుంజుకుంది. ఏప్రిల్ తర్వాత అత్యధిక స్థాయికి చేరింది. శుక్రవారం ఒక్కరోజే 43 పైసలు పెరిగి డాలర్‌తో పోలిస్తే 93.98 వద్ద ముగిసింది. సోమవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి 93.90 సమీపంలో ప్రారంభమై 93.70 స్థాయిలో ట్రేడవుతోంది. రూపాయి పుంజుకోవడానికి విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడు లు సుమారు 1.5 బిలియన్ డాలర్లు రావడం, అమెరికా డాలర్ బలహీనప డటం, చమురు ధరలు తగ్గడం కూడా దోహదపడ్డాయి. మరోవైపు సోమవా రం బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 98.17 డాలర్ల వద్ద ట్రేడవుతూ 0.15 శాతం తగ్గింది. ఇరాన్ అణు కార్యక్రమం, హర్మూజ్ జలసంధిపై చర్చల్లో గణనీయమైన పురోగతి సాధిస్తే మరిన్ని సైనిక దాడులు జరిగే అవకాశం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వారాంతంలో సంకేతాలివ్వడం మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపరిచిందో. అమెరికాలో ఉద్యోగగణాంకాలు అంచనాలను మించడంతో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు పెంచవచ్చన్న అంచనాలు బలపడ్డాయి. డిసెంబరులో వడ్డీ రేటు పెంపునకు 81 శాతం అవకాశముందని మార్కెట్లు అంచనా వేస్తున్నాయి.

తమిళనాడులో దారుణం.. ఎస్సైని కొట్టి చంపిన యువకులు..

రూ.40 లక్షలు పరిహారం ప్రకటించిన సీఎం విజయ్

- తేని జిల్లాలో విధుల్లో ఉన్న ఎస్సై సెంథిల్ కుమార్‌పై మద్యం మత్తులో ఉన్న యువకుల దాడి
- ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ రోడ్డుపై లీల్స్ చేస్తుండగా అడ్డుకున్నందుకు ఘాతుకం
- తీవ్ర గాయాలతో ఘటనా స్థలంలోనే కుప్పకూలిన అధికారి
- నిందితుల్లో నలుగురిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు



చెన్నై,నవంబర్,09 : తమిళనాడులోని తేని జిల్లాలో విధి నిర్వహణలో ఉ న్న స్పెషల్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) సెంథిల్ కుమార్ దారుణ హత్యకు గురికావడం తీవ్ర కలకలం రేపింది. దీపావళి వేడుకల సమయంలో మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు చేసిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఆయన కుటుంబానికి తమిళనాడు ప్రభుత్వం రూ. 40 లక్షల ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ విషాద ఘటనపై తమిళనాడు ముఖ్య మంత్రి విజయ్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. బాధితుడి కుటుం బ సభ్యులకు, బంధువులకు మరియు సహచర పోలీసు సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అధికారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉ ంటుందని సీఎం భరోసా ఇచ్చారు. తేని జిల్లాలోని సమాధర్మపురం ప్రాంతంలో ఆదివారం రాత్రి ఈ దారుణం చోటుచేసుకుంది. స్థానిక యు వకులు కొందరు ప్రధాన రహదారిని అడ్డుకుని, విచ్చలవిడిగా బాణసం చా కాలుస్తూ సోషల్ మీడియా రీల్స్ చిత్రీకరిస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే పాదచారులకు, వాహనదారులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. అదే సమయంలోఅటుగా వెళుతున్న ఎస్సై సెంథిల్ కుమార్ ఆ దృశ్యాన్ని గమనిం చి వెంటనే జోక్యం చేసుకున్నారు. ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకుం డా పండుగ జరుపుకోవాలని ఆ యువకులకు సూచించారు. అయితే, సెంథిల్ కుమార్ హెచ్చరికలను ఆ యువకులు ఏమాత్రం పట్టించు కోలేదు. మరింత నిర్లక్ష్యంగా రోడ్డుపైనే టపాసులు కాలుస్తూ రచ్చ కొనసాగిం చారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న విషయాన్ని డాక్యుమెంట్ చేసేందుకు సెంథిల్ కుమార్ తన మొబైల్ ఫోన్‌లో వారి చర్యలను వీడియో తీయడం ప్రారంభిం చారు. ఇది చూసి ఆగ్రహానికి గురైన ఆ యువకులు ఒక్కసారిగా ఆయనపై దాడికి తెగబడ్డారు. మద్యం, ఇతర మత్తు పదార్థాల ప్రభావంలో ఉన్న ఆ ముఠా ఎస్సైపై తీవ్రస్థాయిలో దాడి చేసింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సెంథిల్ కుమార్ ఘటనా స్థలంలోనే కుప్పకూలిపో యారు. స్థానికులు వెంటనే ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించిన ప్పటికీ, మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ఆరుగుర్ని పొట్టన పెట్టుకున్న ఉన్మాది మృతి



పోలాండ్‌లోని చారిత్రాత్మక క్రకోవ్ నగరంలో దారుణానికి ఒడిగట్టిన ఉన్మాది చనిపోయాడు. ఆరుగురిని కాల్చి చంపిన దుండగుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు సోమవారం పోలీసులు తెలిపారని రాయటర్స్ వెల్లడించింది. ఈ దాడి సమయంలో పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో నిందితుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆసుపత్రికి తరలించి అనేక శస్త్రచికిత్సలు చేసినప్పటికీ, పరిస్థితి విషమించి మరణించా డని అధికారులు వెల్లడించారు. కఠినమైన చట్టాలు ఉన్న పోలాండ్‌లో ఇంత దారుణ మాస్ షూటింగ్ జరగడంతో యావద్దేశం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. తీవ్ర దిగ్భ్రాంతికి గురైన అధికారులు నగరంలో భద్రతను మరింత పెంచారు. 20 ఏళ్ల వయస్సున్న పోలిష్ పౌరుడైన నిందితుడు శనివారం మధ్యాహ్నం పర్యాటకులు, స్థానికులతో రద్దీగా ఉండే క్రకోవ్ నగర ప్రధాన మార్కెట్ స్క్వేర్‌లోకి కార్‌లో వచ్చాడు. కారులో నుంచే జనులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి నలుగురు మహిళలు, ఇద్దరు పురుషులను పొట్టన బెట్టుకున్నాడు. మరో 16 మంది (ఇద్దరు పోలీసులతో సహా) గాయపడ్డారు. నిందితుడి స్వస్థలమైన ఆస్ట్రోవి యెక్ స్వీతోక్రజిస్కీ గ్రామంలోని అతడి ఇంటి వద్ద తల్లి, తండ్రి ,సోదరి మృతదేహాలను పోలీసులు కనుగొన్నారు. ఈ హత్యలను కూడా నిందితుడే చేసి ఉండే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.

వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు







మంచిర్యాల్ (డీకే చాటింపు): జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేసిన 2 నూతన అంబులెన్సులను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అశోక్, ఆర్.ఎం.ఓ. శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాణేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..., గత ఏడాది కాలంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డిఎంఎఫ్) నిధుల నుంచి వైద్య రంగానికి 9 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో కొనుగోలు చేసిన వైద్య పరికరాలకు మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. వెంటిలేటర్ల కొరతను అధిగమించేందుకు 10కి పైగా నూతన వెంటిలేటర్లను కొనుగోలు చేయడం జరిగిందని, మాతా శిశు ఆసుపత్రి కోసం 4, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కోసం 6 చొప్పున మొత్తం 10 వెంటిలేటర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 4 కోట్ల రూపాయలకు పైగా విలువైన వైద్య పరికరాల కొనుగోలు పూర్తయిందని, అదనంగా 4.2 కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా, త్వరలోనే మరిన్ని ఆధునిక వైద్య పరికరాలను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు మెరుగైన శస్త్రచికిత్స సేవలు అందించేందుకు సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో 2 ల్యాపరోస్కోపీ యూనిట్లను కొనుగోలు చేయడం జరుగుతుందని, వీటి ద్వారా తక్కువ రక్తస్రావంతో శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. హెచ్ఐవి, హెపటైటిస్-బి వంటి హైరిస్క్ రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు మాతా శిశు ఆసుపత్రిలో ప్రత్యేక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించిన నిధులు ఇప్పటికే మంజూరయ్యాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలు, శస్త్రచికిత్స సదుపాయాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయవలసిన పరిస్థితులు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో రోజుకు సుమారు 1 వేయి 700 నుంచి 2 వేల మంది వరకు అవుట్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తున్నారని, ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయిన అనంతరం ఆసుపత్రిలో మొత్తం పడకల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కొత్త ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు సాధారణ ఆక్సిజన్ సిలిండర్లపై ఆధారపడకుండా లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ట్రామా కేర్, క్రిటికల్ కేర్, ఐసియూ, మాతా శిశు వైద్య సేవలు, సాధారణ శస్త్రచికిత్సలు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్ తదితర అన్ని రకాల వైద్య సదుపాయాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు పి.ఎం. రాహత్ పథకం అమలులో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగానికి అందిస్తున్న సహకారంతో ఇద్దరు న్యూరాలజిస్టులు, ఒక యూరాలజిస్టు నియామకం జరిగిందని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు 15 పి.జి. సీట్లు మంజూరయ్యాయని, గైనకాలజీ, పిడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాలలో వైద్య విద్యార్థులకు పి.జి. విద్యనభ్యసించే అవకాశం కలిగిందని తెలిపారు. వచ్చే ఏడాది సర్జరీ, అనస్థీషియా తదితర విభాగాలలో పి.జి. సీట్లు, భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ కోర్సులు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కార్డియాలజిస్టు నియామకంతో పాటు క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. లక్షెట్టిపేట ఆసుపత్రిలో ప్రస్తుతం రోజుకు కనీసం 300 మంది నుంచి 500 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారని, సీజన్‌లో రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. వైద్య కళాశాల, ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి జనవరి 26, 2027వ తేదీ నాటికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసి కొత్త భవనంలో వైద్య సేవలు ప్రారంభించే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలకు అత్యంత అవసరమైన రంగాలు వైద్యం, విద్య అని, ఈ రంగాలలో ప్రభుత్వ సేవలను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది పరిమిత వనరులతోనూ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు మరో 2, 3 నెలలలో పూర్తయితే ప్రస్తుతం ఉన్న సమస్యలలో దాదాపు 50 శాతం పరిష్కారమవుతాయని తెలిపారు. క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు చేసి, కార్డియాలజిస్టును నియమించేలా చర్యలు తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధులకు జిల్లాలోనే మెరుగైన వైద్యం అందించవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లో లభించే ఆధునిక వైద్య సదుపాయాలను ఇక్కడే అందుబాటులోకి తీసుకువచ్చి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్స్ వారు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో పని చేయాలని, రోగులను అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తూ, కమీషన్ల కోసం ప్రయత్నించే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. అంబులెన్స్ సేవల నిర్వహణ, వివిధ మండలాల నుంచి ఆసుపత్రులకు రోగులను తరలించే దూరాలు, ఛార్జీలపై రాబోయే 10 రోజులలో సంబంధిత అధికారులతో సమావేశమై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి 2 అంబులెన్సులను అందించడం జరిగిందని, అంతర్ జిల్లా రోగుల తరలింపుతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన ప్రారంభోత్సవాన్ని జనవరి 26వ తేదీన నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత విస్తరించి జిల్లాను వైద్య రంగంలో ఆదర్శంగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇంట్లో తొలి దీపావళి వేడుకలు: కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ ప్రతినిధి,నవంబర్ 9(డీకే చాటింపు): ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహిం చిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి పాల్గొన్నారు. ఇందిర మ్మ ఇళ్ల పథకం కింద ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధి దారు లిఖిత ఇంట్లో ఆమె కుటుంబ సభ్యు లతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. లబ్ధిదారు కు,ఆమె కుటుంబ సభ్యులకు కలెక్టర్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మామిడి తోరణాలు, అరటి బోదెలు, బంతిపూల మాలలతో అందంగా ముస్తాబుచేసిన ఇంది రమ్మ ఇళ్లు దీపావళి శోభతో దేదీప్యమా నంగా వెలుగులు విర జిమ్మాయి. ఇళ్ల వాకిళ్ల లో వేసిన అందమైన ముగ్గులు రంగు రంగుల హరివిల్లు లను తలపించాయి. కలెక్టర్ తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధి దారులు కలిసి సంప్రదా యబద్ధంగా పూజలు నిర్వహించిన అనంత రం బాణాసంచా కాలుస్తూ దీపావళి సంబరాలను జరుపు కున్నారు.ప్రభుత్వ ఆర్థిక సహకారంతో సొంతింటి కలను సాకారం చేసుకున్న తమ ఇంట్లో తొలి దీపావళి పండుగను జిల్లా ఉన్నతాధికారు లు, ప్రజాప్రతినిధులతో కలిసి జరుపుకోవడం పట్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞ తలుతెలిపారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడు తూ, ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కలిగి ఉండటం చిరకాల వాంఛ అని అన్నారు. ఈ విషయాన్ని గుర్తిం చిన ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఎవరికి రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేకుండా పూర్తి పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని, నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ఇంటి నిర్మాణ ప్రగతిని అనుసరిస్తూ నాలుగు దశలలో రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం జమ చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ సహకారంతోసొంతింటి కలను సాకారం చేసు కుని, దివ్వెల వెలుగు లతో లబ్ధిదారులు సొంతింట్లో తొలి దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. మిగతా లబ్ధిదారులు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ యంత్రాంగం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తా మని భరోసా కల్పించా రు.ఇందిరమ్మ లబ్ధిదా రులకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఇంటి నిర్మాణా నికి రుణాలు అంద జేయిస్తున్నామని తెలిపారు. ఇళ్లు మంజూరైన వారం దరూ సకాలంలో నిర్మా ణాలను పూర్తి చేసుకు నేలా ఇందిరమ్మ కమి టీలు ప్రత్యేక చొరవ చూపాలని సూచించా రు. అర్హులైన వారికి మరో వారం,పది రోజుల్లో రెండో విడత లో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. గుడిసెలు లేని రాష్ట్రం గా తెలంగాణను తీర్చి దిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగు ణంగా మలిదశ ఇళ్ల మంజూరులో గుడిసె 1ల్లో నివసిస్తున్న వారికి తొలి ప్రాధాన్యత కల్పి స్తామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా గుడిసెల్లో నివసిస్తున్న ట్లయితే, వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావా లని ఇందిరమ్మ కమిటీ లను కోరారు .ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం త్వరలోనే చేయూత పథకం కింద కొత్త పెన్షన్లు కూడా మంజూరు చేయనుం దని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతు వులు, ఒంటరి మహిళ లు తదితరులకు పెన్షన్లు వర్తించేలా చూడాలని అధికా రులను ఆదేశించారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు.అధికార వికేంద్రీకరణ ద్వారా పల్లెల సత్వర ప్రగతికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పన్నుల చెల్లింపులకు సంబంధించిన నిధుల ను నేరుగా గ్రామ పంచాయతీల ఖాతా ల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని పేర్కొన్నారు. ప్రస్తుత తీవ్ర వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని యాసంగి లో వరి సాగు చేయ వద్దని,వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. కాగా, కుర్నాపల్లి గ్రామం లోని మరో ఇందిరమ్మ ఇళ్లలబ్ధి దారు ప్రియాంక ఇంటి వద్ద అదనపు కలెక్టర్ భుజంగరావు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం లో పాల్గొని లబ్ధి దారు లతో కలిసి దీపావళి వేడుకలు జరుపు కున్నారు. కార్యక్ర మంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, మండల ప్రత్యేక అధికారి (డీఆర్డీఓ) సాయన్న, బోధన్ ఆర్డీఓ విజయకుమారి, స్థానికసర్పంచ్‌సాయిలుమండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజాగౌడ్, హౌసింగ్ డీఈ గంగాధర్, ఎంపీడీఓ శంకర్ నాయక్,తహసీల్దార్ దత్తాద్రి, స్థానిక నాయకులు పులి శ్రీనివాస్, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి ఏఐకేఎస్ జాతీయ మహాసభలు

(డీకే చాటింపు,హైదరాబాద్): నల్లగొండలో ఈ నెల 15 నుంచి 18 వరకు అఖిల భారత కిసాన్ సభలు (ఏఐకేఎస్)36వ జాతీయ మహాసభలు నిర్వహించనున్నారు.సభలు జయప్రదం చేయాలని కోరుతూ నగరం లోని బాగ్‌లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఏఐకేఎస్ హెయిర్‌బెలూన్‌ను గాల్లోకి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం కమిటీ చైర్మెన్ జూలకంటి రంగారెడ్డి, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి టి.సాగర్, కోశాధికారి మూడ్ శోభన్, ఉపాధ్యక్షులు నంద్యాల నర్సింహారెడ్డి, అరిబండి ప్రసాదరావు, సహాయ కార్యదర్శి ఉ డత రవీందర్, లెల్లెల బాలకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు పాలడుగు భాస్కర్, ఎమ్‌డీ అబ్బాస్, జి.రాములు, ఆశయ్య, అరుణజ్యోతి, ఆర్.వెంకట్రాములు, శ్రీరాంనాయక్, ధర్మానాయక్, బి.పద్మ, శ్రీకాంత్, కిరణ్, సుందర్, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డ నల్లగొండలో తొలిసారి ఏఐకేఎస్ జాతీయ మహాసభలు జరగబోతుండటం గర్వకారణంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రజలు, రైతులందరు కూడా మహాసభలు జయప్రదం కావాలని ముందుకు రావడం, ఆదరించడం గొప్ప విషయమన్నారు. ఇప్పటికే లక్షన్నర కుటుంబాలను కలిశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు తోసినంత ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారని చెప్పారు. ఇంటింటి ప్రచారం చేస్తున్నామనీ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే రైతు సంఘం లాంటి సంఘాలు ముందుండి పోరాడాలని ప్రతి ఒక్కరూ అంటున్నారనీ, పార్టీలకు అతీతంగా బహిరంగ సభకు వస్తామని ప్రజలు హామీనిస్తున్నారని చెప్పారు. 15న నల్లగొండలో మహారైతు ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందనీ, దానికి మాజీ ఎంపీ బృందాకరత్, అశోక్‌దావలే, విజ్జుకృష్ణన్ హాజరవుతారని తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం జాతీయ నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం జరిగిన నడిగడ్డ నల్లగొండలో ఏఐకేఎస్ మహాసభలు జరగడం గొప్ప విషయమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ అన్నదాతలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నదని విమర్శించారు. ఢిల్లీలో గొప్ప రైతాంగ పోరాటం చేసినా మోడీ సర్కారు మొండిగా ముందుకెళ్తున్నదని విమర్శించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రైతాంగ పోరాటాలకు ఏఐకేఎస్ మహాసభలు దిక్సూచిగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ వేడుకల ఏర్పాట్లపై ఐజీ స్పోర్ట్స్ విభాగం కోచ్‌ల బృందం పర్యవేక్షణ



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 9 (డీకే చాటింపు): జిల్లాలో నిర్వహించ నున్న 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -- 2026 ముగింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యం లో విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. కార్యక్రమంలో భాగంగా ఐజీ స్పోర్ట్స్ విభాగం నుంచి నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన వివిధ క్రీడా విభాగాలకు చెందిన కోచ్‌ల బృందం వాటర్ స్పోర్ట్స్ , అథ్లెటిక్స్ , సైక్లింగ్, క్రాస్ కంట్రీ ,స్విమ్మింగ్ , ఆర్చరీ తదితర క్రీడా విభాగాలకు సంబం ధించి చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పర్యవేక్షిస్తోంది. క్రీడాకారులకు అవసరమైన మైదానాలు , క్రీడా సామగ్రి , సాంకేతిక సదుపాయాలు , భద్రతా ఏర్పాట్లు, పోటీల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తూ, ఆయా విభాగాల కోచ్‌ల సూచనలు మరియు సలహాల మేరకు ఏర్పాట్లను మరింత పకడ్బందీగా చేపడు తున్నట్లు కమిషనర్ సాయి చైతన్య వివరించారు. ఐజీ స్పోర్ట్స్ విభాగం నుంచి వచ్చిన కోచ్‌ల బృందం నిజామాబాదు పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యని .ఐజి స్పోర్ట్స్ విభాగం కోచులు పి. కృష్ణా రావు , ఎన్. శ్రీని వాస్,ఎమ్.డి బాబా ఎం. రతన్ కుమార్ , డి. సతీష్ ,డి. యామన్,ఎండి మోసిన్ ,బొబ్బిలి నరసయ్య , కృష్ణ , ఆనంద్ తదితరు లు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితో పాటు ఆర్ముడు రిజర్వ్ ఏసిపి కృష్ణ , సిసిఎస్ ఏసిపి శ్రీశైలం , టాస్క్ ఫోర్స్ ఏసిపి నరేందర్ , రిజర్వు ఇన్స్పెక్టర్స్ ధరణి కుమార్, శేఖర్ బాబులుపాల్గొన్నారు.

ధరణి పోర్టల్ లో అక్రమాలకు పాల్పడ్డా రఘునాథ ఆలయం భద్రతకు చర్యలు తీసుకోండి



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 9 (డీకే చాటింపు):నిజామాబాద్ జిల్లాకే తల మాణికమైన శ్రీ రఘునాథ ఆలయం ఖిల్లా చారిత్రక కట్ట డాన్ని కాపాడుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని తగు రక్షణ కల్పించాలని ఆలయ ట్రస్ట్ చైర్మన్, సభ్యులు మొక్క దేవేందర్ గుప్తా, తాటి వీరేశం, శ్రీనివాస్, అంబదాస్ ,అశోక్ గురు వినయ్ ప్రసాద్, తదితరుల భక్తులు కోరుతూ జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఎండోమెంట్ కమిషనర్ గారికి విజ్ఞప్తి చేశారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద మాదం రాళ్లు తొలగించడం ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని ఇది ప్రమాదవశాత్తు లేదాఉద్దేశ పూర్వకంగా సంఘటనలు జరుగుతున్నాయా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆలయం భద్రత పై ప్రత్యేకంగా పోలీసులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఆలయం చుట్టూ ఉన్న 53 ఎకరాల స్థలం కూడా ఆలయానికి కేటాయించి ప్రహరీ నిర్మాణానికి విధులు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ కు అదేవిధంగా ఎంపీ అరవింద్ కు అదే విధంగా దేవదాయ శాఖ మంత్రి ,స్థానిక ఎమ్మెల్యేలకు ప్రభుత్వ సలహాదారుల కు విజ్ఞప్తి చేశారు. ఆలయ పరిరక్షణకై భూముల కేటాయింపు పై ప్రభుత్వ కార్యదర్శి ముఖ్యమంత్రి కు వినతి పత్రాలు అంద జేసినట్లు వివరించారు.

అధికారులపై చర్యలు తీసుకోండి



ఆర్మూర్ విలేఖరి నవంబర్ 9 (డీకే చాటింపు):నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లో ధరణి పోర్టల్ లో జరిగిన అక్రమాలపై వాటికి సహకరించిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని గంగారెడ్డి సంతోష్ లు వేరువేరు సర్వే నంబర్లు అక్రమాలకు సూచించారు. ముఖ్యంగా ధరణి పోర్టల్ అక్రమాలకు ఒక ఆయుధంగా రెవెన్యూ వారికి అక్రమ మార్గంలో భూముల ఆక్రమణకు సహకరిస్తున్న రాజకీయ నాయకులు ఆదాయవానరుగా మారిందని అన్నారు. నియోజకవర్గంలోని కమ్మర్పల్లి మండలం అమీన్ నగర్ గ్రామంలో 73 సర్వే నెంబర్లు 289 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా దీనిలో 35 ఎకరాలు పట్టాలాండ్ గా మార్చాలని ఇది ఏ విధంగా సాధ్యపడిందని ఎమ్మార్వో స్థాయి అధికారులు అస్సలు లేనిదే జరుగుతుందా అని వీరి వెనుక బి ఆర్ఎస్ నాయకులు హస్తము ఉందని ఆరోపించారు. ఏళ్ల తరబడి పేదలు సాగు చేసుకుంటున్నా ఈ అసైన్డ్ భూములను భూస్వాములు దర్జాగా పట్టా చేసుకుంటున్నారని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కేవలం కంప్యూటర్ ఆపరేటర్ల తప్పిదం అంటూ వారిపై తూతు మంత్రంగా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా బాల్కొండ మండలం ముక్కాల్ గ్రామంలో రెండు ఎకరాల 16 గుంటలు 319 సర్వే నంబర్లు అసైన్డ్ భూమిని పట్టా భూమిగా మార్చే కుట్ర జరిగిందని 10 కోట్ల విలువ భూమి ఉందని బీజేవైఎం నాయకులు సంతోష్ అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం 22 ఏ కింద పట్టా భూములను ఇండ్ల స్థలాలను కూడా మార్చడంతో సామాన్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారిన పథకాల పేర్లు మార్చిన భూముల వివరాల్లో ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పకడ్బందీగా భూములు రికార్డులను భద్రపరిచాల్సిన అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం శోచనీయమని అన్నారు. రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాల్సిన నాయకులే కబ్జాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. జిల్లా కలెక్టర్ కమిషనర్ లు వీటిపై అధికారులపై సమగ్ర విచారణ చేయాలని కోరారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
మంగళవారం,నవంబర్,10, 2026

అన్ని వివక్షలనూ తొలగించేలా వుండాలి

ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) జనవరి 13న 'ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నియమావళి–2026? (హెచ్.ఇ.ఐ.ఎస్) మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రధాన ఉద్దేశం మతం, జాతి, లింగం, జన్మస్థలం, వైకల్యం ఆధారంగా వివక్ష లేకుండా చూడటం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక బలహీన వర్గాల పట్ల వివక్షను, కుల ఆధారిత వివక్షను నిలువరించడం దీని లక్ష్యం. వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం జరిగిన పోరాటాలవల్ల ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి. అంతేగాని, ఇవేవీ బహుమతిగా వచ్చి పడినవి కాదు. ఈ మార్గదర్శకాలు పెద్ద చర్చకే దారితీశాయి. ఉన్నత వర్గాలవారు తీవ్రంగా నష్టపోతారని కొందరు?' ఇప్పటికే 2012 మార్గదర్శకాల ద్వారా ఎస్సి, ఎస్టి సెల్స్ ఉన్నాయి. మరి ఈ నూతన నిబంధనలు ఎందుకని?' మరికొందరు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అధికారి అలంకార్ అగ్నిహోత్రి ఏకంగా తన పదవికే రాజీనామా చేశారు. పలు సవరణలు చేయాలని కొందరు కోరుతున్నారు. అసలు ఈ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? నిజంగా వీటి ద్వారా విద్యాసంస్థల్లో వివక్షను పోగొట్టగలమా? వీటి అమలు ఎలా ఉండబోతోంది? మరోవైపు సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలైంది. వాదనలు విన్న కోర్టు స్టే విధించింది. దీనితో నూతన మార్గదర్శకాలలో ఎటువంటి మార్పులు జరుగుతాయనేది పెద్ద ప్రశ్నగానే మారింది.ఇ దేశంలో వివక్ష ఈ నాటిది కాదు. కులం పేరుతో, జాతి పేరుతో, లింగం పేరుతో వందల ఏళ్ళగా వివక్ష కొనసాగుతున్నది. వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే నమ్మగలమా? కానీ ఇది అక్షర సత్యం. పుట్టుకనే ఒక ''ఘోర ప్రమాదం''గా అభివర్ణించి వారిని ఆత్మహత్య చేసుకునే విధంగా పురికొల్పుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో రోహిత్ వేములపై ఇటువంటి దారుణమే జరిగింది. ముంబై లోని బివైఎల్ నాయర్ హాస్పిటల్‌లో పి.జి వైద్య విద్యార్థిని పాయల్ తాడ్వి గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవడంతో తోటి డాక్టర్ల వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. దర్శన్ సోలంకి కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. సోలంకి 2023 ఐఐటి బాంబేలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థి. తన కులం తెలిసిన తర్వాత తోటి విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వివక్ష ఎదురవుతోందని కుటుంబ సభ్యులతో వాపోయిన కొద్దిరోజులకే ఆత్మహత్య చేసుకున్నారనే అంశాలకు కోర్టు విస్తుపోయింది. నూతన ఆలోచనలకు కేంద్రాలుగా ఉండాల్సిన విద్యాసంస్థలు కుల వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చేదు నిజం. ఇలాంటి కేసులపై కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి మార్గదర్శకాలు తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2021 మధ్య కాలంలో ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, వారిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి సామాజిక వర్గాలకు చెందినవారే ఉన్నారు. యుజిసి గణాంకాల ప్రకారం ఈ దశాబ్ద కాలంలో కుల వివక్ష ఫిర్యాదులు 118 శాతం పెరిగాయి. విద్యార్థుల నమోదులో 14 శాతం ఎస్సి వర్గాల విద్యార్థులు ఉంటే, అధ్యాపక వృత్తి వచ్చేసరికి కేవలం 6 శాతానికి పడిపోతోందని అఖిల భారత ఉన్నత విద్యా సర్వే–2025 (ఎ.ఐ.ఎస్.హెచ్.ఇ) గణాంకాలు చెబుతున్నాయి. 2012 మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సి, ఎస్టి సెల్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలు, గ్రీవెన్స్ పోర్టళ్లు ఉన్నాయి. అయినప్పటికీ ఇన్ని వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వాటి అమలు అసంబద్ధంగా ఉండమే ఇందుకు ప్రధాన కారణం. యూనివ ర్సిటీలు, కాలేజీల్లో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఇప్పటికే యుజిసి స్పష్టం చేసింది. అయితే దీని ప్రకారం దేశంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో 'ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్' (ఇ.ఒ.సి) ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. విచారణ గడువు లోపల ముగించాలి. దోషులుగా తేలితే శిక్షలు కఠినంగా అమలు చేయాలి. అవసరమైతే సంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి. లేదా నిధులను ఆపేయాలి. దీనిలో ముఖ్యమైనది ఈ సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మహిళలు, వికలాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది. 2012 నాటి నిబంధనల మాదిరిగా కాకుండా?నూతన నిబంధనలను ప్రజాస్వామ్యబద్ధంగా అమలు చేయాలి. ఐఐటి, ఐఐఎం, ఎయిమ్స్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో అమలు జరిగేలా అవసరమైన మార్పులు చేయాలి. ఈక్విటీ ఆపర్చునిటీ సెల్స్ విభాగాలు వర్శిటీల వైస్ ఛాన్సలర్ల అధీనంలో కాకుండా?నిష్పాక్షిక ప్రతినిధులతో ఉండాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయ పరిపాలనతో సంబంధం లేని ఎస్సి, ఎస్టి, ఓబిసి ప్రతినిధులు మెజారిటీగా ఉండే ఒక స్వతంత్ర చట్టబద్ధమైన కమిటీ ఉండాలి. విద్యార్థి ప్రతినిధులను 'మెరిట్' ఆధారంగా నామినేట్ చేయకుండా ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలి. దోషుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించే అధికారు లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. దేశ్‌పాండే కమిటీ సిఫార్సు చేసినట్లుగా ఆరోపణను నిరూపించాల్సిన బాధ్యతను సంస్థలపైనే ఉంచాలి.



ఉప్పల్‌లో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

ఉప్పల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ -870 (నాగోల్ వైపు) వద్ద నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన శ్రీమతి పి. సంగీత, డిప్యూటీ డైరెక్టర్ జనరల్-రోజుకు 500-600 మందికి ఆధార్ సేవలు అందించే సామర్థ్యం। ఆన్లైన్ ద్వారా ముందస్తు టోకెన్ బుకింగ్ సౌకర్యం








మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రజలకు ఆధార్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఉప్పల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ C-870, నాగోల్ వైపున నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీమతి పి. సంగీతప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ఈ కేంద్రం ద్వారా రోజుకు సుమారు 500 నుంచి 600 మంది వరకు ఆధార్ సంబంధిత సేవలను పొందగలరని తెలిపారు. దీంతో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల వారికి ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం ఆన్లైన్ ద్వారా ముందస్తు టోకెన్ బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలు ముందుగానే అపాయింట్‌మెంట్ బుక్ చేసుకుని, నిర్దీత సమయానికి కేంద్రానికి రావడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చని సూచించారు. టోకెన్ బుకింగ్ కోసం UIDAI అధికారిక అపాయింట్‌మెంట్ వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని తెలిపారు.అపాయింట్‌మెంట్ బుకింగ్ వెబ్‌సైట్: https://appointments.uidai.gov.in/bookappointment. aspxఆధార్ సేవలు మరియు రుసుములుప్రజలకు అందుబాటులో ఉండే ఆధార్ సేవల వివరాలను అధికారులు వెల్లడించారు. నూతన ఆధార్ నమోదు (New Aadhaar Enrolment) పూర్తిగా ఉచితం. అలాగే 5 సంవత్సరాలు మరియు 15 సంవత్సరాల వయస్సులో నిర్వహించే తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ (Mandatory Biometric Update) కూడా ఉచితంగానే నిర్వహించబడుతుంది.ఇతర సేవలలో:- డెమోగ్రాఫిక్ అప్‌డేట్ : రూ. 75 మాత్రమే- బయోమెట్రిక్ అప్‌డేట్ : రూ. 125 మాత్రమే- ప్రజలు నిర్దీత రుసుములు మాత్రమే చెల్లించి అధికారిక ఆధార్ సేవా కేంద్రాల ద్వారా సేవలు పొందాలని, అదనపు చార్జీలు వసూలు చేసే మధ్యవర్తులను ఆశ్రయించవద్దని అధికారులు సూచించారు. ప్రారంభోత్సవం అనంతరం కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సేవలను క్రమబద్ధంగా, పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ముందస్తు టోకెన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నపిల్లలతో వచ్చే తల్లిదండ్రులు తదితరులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఆధార్ సేవలకు అవసరమైన పత్రాలు, సేవల విధానం మరియు ఇతర సంబంధిత వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా, అధికారిక ఆధార్ సేవా కేంద్రం ద్వారానే ఆధార్ సంబంధిత సేవలను పొందాలని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖ×ణూ× హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం శ్రీమతి కె. ఎం. భారతి, డైరెక్టర్, శ్రీ నాయిని శ్రీ రంగనాథ్ రెడ్డి, IRTS, డిప్యూటీ డైరెక్టర్, తెలంగాణ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్ పాల్గొన్నారు.అలాగే BLS International Services Ltd. రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ ఖబఖ్మితీ, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, మేడ్చల్--మల్కాజిగిరి ఆపరేషన్స్ మేనేజర్ సి. కార్తీక్, సెంటర్ మేనేజర్ బి. వెంకన్న మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అలీసాగర్‌లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లను
పరిశీలించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 9 (డీకే చాటింపు):5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 ముగింపు కార్యక్ర మంలో భాగంగా అలీసాగర్‌లో నిర్వహిం చనున్న వాటర్ స్పోర్ట్స్ పోటీలకు సంబం ధించి చేపడుతున్న ఏర్పాట్లను నిజామా బాద్ పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య, పరి శీలించారు.అలీసాగర్‌లో వాటర్ స్పోర్ట్స్ పోటీల నిర్వహ ణకు అనువైన నీటి విస్తీర్ణం , నీటి లోతు , నీటి సామర్థ్యం , పోటీలు నిర్వహిం చే ప్రాంతం , క్రీడాకారులకు అందు బాటులో ఉండాల్సిన సౌకర్యాలను సమ గ్రంగా పరిశీలించారు.అదేవిధంగా పోటీల నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న బోట్లు ,వాటి పనితీరు , బోట్లను నీటిలోకి దించే ప్రదేశాలు ,బోట్లు నిలిపి ఉంచే స్థలాలు , క్రీడా కారులు బోట్ల వద్దకు చేరుకునేందుకు ఏర్పాటు చేస్తున్న మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోటీల సమయంలో బోట్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగ కుండా తగిన ఏర్పాట్లు చేయాలనిఅధికారులకుసూచించారు. ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్ పోటీలలో పాల్గొనే క్రీడాకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ,నీటి పరి స్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట్ల భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచా లని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించేం దుకు రెస్క్యూ బోట్లు , లైఫ్ జాకెట్లు , లైఫ్ గార్డులు , ఈతగాళ్లు , అత్యవసర వైద్య సదు పాయాలుసిద్ధం గా ఉంచాలనిఆదేశించారుఅలాగే



పోటీల నిర్వ హణ ప్రదేశంలో క్రీడాకారులు , కోచ్‌లు , సాంకేతిక సిబ్బంది , అధికారుల రాకపో కలకు అనువైన ఏర్పాట్లు చేయడంతో పాటు , ప్రేక్షకుల భద్రత , వాహనాల పార్కింగ్, తాగునీరు,ఇతర మౌలిక సదుపా యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిం చారు. అధికారులు సమన్వయంతో పని చేయాలనిపోలీస్ కమిషనర్ ఆదేశిం చారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పాల్గొనే పోలీస్ క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించా లన్నారు.బోధన్ ఎసిపి శ్రీనివాస్ బోధన్ రూరల్ సీఐ విజయ బాబు,రుద్రూర్ సిఐ శ్రీకృష్ణ,బోధన్ ఎస్సైఓ శ్రీ వెంకటనారాయణ , ఎడపల్లి ఎస్సై రమ మరియు స్పోర్ట్స్ విభాగానికి సంబంధిం చినటువంటి సంబంధి త సిబ్బంది తదితరు లుపాల్గొనడం జరిగింది.



(డీకే చాటింపు,కొడంగల్): కొడంగల్ నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య పుట్టినరోజు వేడుక జరుపుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



(డీకే చాటింపు,కొడంగల్):కొడంగల్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రులు సీతక్క, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు..

పేకాటలో కేసులలో 649 మందిపై కేసు,
రూ 13,07,380 స్వాధీనం:పోలీస్ కమిషనర్ వెల్లడి

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 9 (డీకే చాటింపు): నిజామాబాద్ కమిష నరేట్ పరిధిలో దీపా వళి పండుగ సందర్భం గా 07తేదీ నుండి 09వ తేదీ వరకు పేకాట ఆడుతున్న వారిని ఈ దిగువ తెలిపిన విధంగా డివిజన్ల వారిగా కేసు లు నమోదు చేయడం జరిగిందనీ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. నిజామాబాద్ కమిష నరేట్ పరిధిలోని నిజా మాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో మొత్తం 125 కేసులు నమోదు చేయడంతో పాటుగా మొత్తం రూ 13,07,380/- స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిజామా బాదు పోలీస్ కమీష నర్ పి.సాయి చైతన్య, తెలిపారు. నిజామా బాద్ డివిజన్ లో మొత్తం కేసులు29 , పేకాట ఆడుతూ పట్టు బడిన వ్యక్తులు 175 మంది , మొత్తం రూపాయలు 5,25,370=00/- ఆర్మూర్ డివిజన్ లో మొత్తం కేసులు 26 , పేకాట ఆడుతూ పట్టుబడిన మొత్తం 131 మంది,మొత్తం రూ. 2,20,760=00/- . బోధన్ డివిజన్ లో మొత్తం కేసులు 70 , పేకాట ఆడుతూ పట్టుబడిన వ్యక్తులు 343 మంది,మొత్తం రూ 5,61,250=00/- మూడు డివిజన్ ల మొత్తం కేసులు 125 మూడు డివిజన్ లో పేకాట ఆడుతూ పట్టుబడిన



వ్యక్తులు మొత్తం 649 మంది దీపావళి పండుగ సందర్భంగా పేకాట స్థావరాలపై నియం త్రించడానికి ప్రత్యేక నిఘా , ప్రత్యేక టీం మరియు కంట్రోల్ రూం ఏర్పాటుచేయడం జరిగింది అని తెలిపారు.

బుగ్గ లో ప్రారంభం అయిన కార్తీక మాసం మొదటి సోమవారం వేడుకలు



బెల్లంపల్లి (డీకే చాటింపు)కార్తీక మాసం మొదటి సోమవారం రోజు బుగ్గదేవాలయం కోనేటిలో దీపాలు వదిలి వాయనం ఇచ్చుకుంటున్న మహిళా భక్తులు ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే అమూరాజుల శ్రీదేవి రాజేశ్వర్, మాజీ ఆలయ ఛైర్పర్సన్ మసాడి శ్రీదేవి శ్రీరాములు, మాజీ సర్పంచ్. జిల్లాపల్లి. స్వరూప వెంకటస్వామి.ఈవో . వేణుగోపాల్ గుప్తా,అర్చకులు. సతీష్ శర్మ, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

28వ రోజుకు చేరిన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె
ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కు వినతి పత్రం అందజేత



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్9(డీకే చాటింపు): నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె 28 రోజులకు చేరింది. దీపావళి పండుగ సైతం చేసుకోకుండా నిరవధిక నిరాహార దీక్షలో ఉద్యోగులు పాల్గొ న్నారు. సెల్ ఫోన్ లైట్లతో చీకట్లను తొలగించాలని ప్రభుత్వానికి కను విప్పు కలగాలని సమస్యలు పరిష్క రించాలని కోరుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్ అలీని కలిసి సమస్యలను వివరించారు. సమస్యలను సానుకూలంగా విన్నటువంటి ప్రభుత్వ సలహాదారు వెంటనే వైద్యారోగ్య శాఖ చీఫ్ సెక్రటరీ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు.28వ రోజుకు చేరిన 17 వేల మంది ఉద్యోగుల ఆర్త నాదాలు ప్రభుత్వానికి వినబడడం లేదా అని అన్నారు. ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడి సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేశారు.



బుగ్గ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన డీసీపీ భాస్కర్



బెల్లంపల్లి (డీకే చాటింపు) మంచిర్యాల డి.సి.పి. ఏ భాస్కర్ సోమ వారం రోజు ఉదయం శ్రీ బుగ్గరాజరాజేశ్వర స్వామి వారి దర్శిం చారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు వారికి పూర్ణకుం భం తో స్వాగతం పలికి అభిషేక కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేసినారు దేవాలయ కార్యనిర్వహణఅధికారి గర్రేపల్లి వేణుగోపాల్ గుప్తా శాలువాతో సన్మానించినారు,అనంతరం దేవాలయ అర్చకులు డీసీపీ కి ఆశీర్వచనం అందచేశారు.

మరోసారి పెరగనున్న టెలికాం రీఛార్జ్ ధరలు..!

టెలికాం యూజర్ల జేబులకు త్వరలోనే పెద్ద చిల్లు పడనుంది. దేశీయ టెలికాం రంగంలో పోటీ తగ్గి, మార్కెట్ స్థిరంగా ఉండటంతో రాబోయే 4 నుండి 5 నెలల్లో మొబైల్ రీఛార్జ్ ధరలను మరో 12 నుండి 15 శాతం వరకు పెంచేందుకు జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు సిద్ధమవుతున్నాయి. దేశవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్ కవరేజీని వేగంగా విస్తరించడం, హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందుబాటులోకి తేవడం, కంపెనీల నెట్‌వర్క్ నిర్వహణ ఖర్చులు గణనీయంగా పెరగడమే ఈ టారిఫ్ పెంపునకు ప్రధాన కారణం.

దీనికి తోడు ప్రతి వినియోగదారుడి నుండి వచ్చే సగటు ఆదాయాన్ని (ఆర్పు) పెంచుకోవాలని కంపెనీలు భావిస్తుండటంతో, నెలవారీ రీఛార్జ్ ప్లాన్ల ధరలు మరింత ప్రియం కానున్నాయి.

ఇప్పటికే పెరిగిన ఖర్చులతో సతమతమవుతున్న సామాన్యులు, డిజిటల్ వినియోగదారులపై ఈ తాజా టారిఫ్ బాదుడు అదనపు ఆర్థిక భారంగా మారనుంది.

దేశీయ టెలికాం రంగంలో పోటీ తగ్గి, మార్కెట్ స్థిరంగా ఉండటంతో రాబోయే 4 నుండి 5 నెలల్లో మొబైల్ రీఛార్జ్ ధరలను మరో 12 నుండి 15 శాతం వరకు పెంచేందుకు జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు సిద్ధమవుతున్నాయి. దేశవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్ కవరేజీని వేగంగా విస్తరించడం, హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందుబాటులోకి తేవడం, కంపెనీల నెట్‌వర్క్ నిర్వహణ ఖర్చులు గణనీయంగా పెరగడమే ఈ టారిఫ్ పెంపునకు ప్రధాన కారణం.

ఆదాయాన్ని (ఆర్పు) పెంచుకోవాలని కంపెనీలు భావిస్తుండటంతో, నెలవారీ రీఛార్జ్ ప్లాన్ల ధరలు మరింత ప్రియం కానున్నాయి. ఇప్పటికే, జూన్ తర్వాత జియో కొత్తగా 80 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను చేర్చుకొని తన యూజర్ బేస్‌ను 54.1 కోట్లకు పెంచుకోగా, ఆర్పు నెలకు రూ. 218కి చేరింది.



ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరణలో కొత్త రికార్డు



దేశంలో నగదు వినియోగం మరోసారి పెరుగుతోంది. ఏటీఎంల ద్వారా నగదు ఉపసంహరణలో గత కొంతకాలంగా తగ్గుదల కనిపించినప్పటికీ. ఇటీవలి నెలల్లో మళ్లీ వేగం పుంజుకుంది. 2026 ఆగస్టులో ఏటీఎంల ద్వారా ఏకంగా రూ. 2.24 లక్షల కోట్ల నగదు ఉపసంహరించుకున్నట్లు ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక పేర్కొంది. అంతేకాకుండా దేశంలో చలామణిలో ఉన్న మొత్తం నగదు కరెన్సీ విలువ కూడా రూ. 43 లక్షల కోట్లకు చేరుకుంది. ఏటీఎంల ద్వారా నగదు తీసుకునే విధానంలో ఇటీవలి నెలల్లో స్పష్టమైన పెరుగుదల కనిపిస్తోంది. 2026 జూన్‌లో రూ. 2.18 లక్షల కోట్లు ఏటీఎంల ద్వారా ఉపసంహరించుకున్నారు. జూలైలో ఈ మొత్తం రూ. 2.19 లక్షల కోట్లకు పెరిగింది. ఇక ఆగస్టులో మరింత పెరిగి రూ. 2.24 లక్షల కోట్లకు చేరింది. దీంతో వరుసగా మూడు నెలల పాటు ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరణ పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గత కొంతకాలంగా ఏటీఎం నగదు ఉపసంహరణలో తగ్గుదల కనిపించిన నేపథ్యంలో ఈ పెరుగుదల ప్రాధాన్యం సంతరించుకుంది. ఎస్బీఐ రీసెర్చ్ ప్రకారం, ఏటీఎంలతో పాటు బ్యాంకు శాఖల నుంచి నగదు ఉపసంహరణలోనూ పెరుగుదల కనిపిస్తోంది. 2026 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు బ్యాంకుల నుంచి నెలకు సగటున సుమారు రూ. 7.3 లక్షల కోట్ల నగదు ఉపసంహరణ జరిగింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ సగటు సుమారు రూ. 7.8 లక్షల కోట్లుగా ఉంది.

ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు శాఖల నుంచి నగదు ఉపసంహరణ సుమారు రూ. 5-6 లక్షల కోట్ల స్థాయిలో స్థిరంగా కొనసాగుతున్నట్లు నివేదిక పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం సుమారురూ. 4 లక్షలకోట్ల అదనపు నగదు చలామణిలో ఉన్నట్లు ఎస్బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. నగదు వినియోగం పెరగడానికి పలు కారణాలు ఉన్నాయని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 2025 ఏప్రిల్‌లో ఆర్‌బీఐ తీసుకొచ్చిన నిబంధన దీనికి ఒక కారణంగా పేర్కొంది.

ఈ నిబంధన ప్రకారం దేశంలోని 90 శాతం ఏటీఎంలలో రూ. 100, రూ. 200 వంటి చిన్న విలువ కలిగిన నోట్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. 2026 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు బ్యాంకుల నుంచి నెలకు సగటున సుమారు రూ. 7.3 లక్షల కోట్ల నగదు ఉపసంహరణ జరిగింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ సగటు సుమారు రూ. 7.8 లక్షల కోట్లుగా ఉంది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు శాఖల నుంచి నగదు ఉపసంహరణ సుమారు రూ. 5-6 లక్షల కోట్ల స్థాయిలో స్థిరంగా కొనసాగుతున్నట్లు నివేదిక పేర్కొంది. దీంతోచిన్న నోట్లను ఏటీఎంల ద్వారా పెద్ద మొత్తంలో ప్రజలు ఉపసంహరించుకుంటున్నట్లు నివేదిక సూచిస్తోంది. డిజిటల్ పేమెంట్లు, యూపీఐ లావాదేవీలు భారీగా పెరుగుతున్నప్పటికీ.. మరోవైపు నగదు వినియోగంకూడా కొనసా గుతోంది. ముఖ్యంగా చిన్న మొత్తాల చెల్లింపులు, రోజువారీ అవసరాలు, నగదు ఆధారిత లావాదేవీల కోసం ప్రజలు ఏటీఎంలను వినియోగిస్తున్నారని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. మొత్తంగా చూస్తే.. 2026లో ఏటీఎంల నుంచి రూ. 2.24 లక్షల కోట్ల నగదు ఉపసంహరణ, చలామణిలో ఉన్న నగదు రూ. 43 లక్షల కోట్లకు చేరడం దేశంలో నగదు వినియోగం ఇప్పటికీ గణనీయమైన స్థాయిలోనే ఉందనే విషయాన్ని వెల్లడిస్తోంది.

భారత్- అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్దత

భారత్- అమెరికా మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పంద చర్చలు స్తబ్దతకు చేరుకున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చల్లో ఇరు దేశాలు కీలక అంశాలపై చర్చించాయన్నారు. అయితే ఇకపై పరస్పరం కొత్త రాయితీలు ఇవ్వడం లేదా అదనపు అంశాలను అంగీకరించడం చాలా కష్టమని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన చర్చలు అత్యంత కఠినమైనవిగా ఉన్నాయని.. ప్రస్తుతం చర్చలు స్థబ్దత దశకు చేరుకున్నాయని మ్యూనిచ్ భద్రతా సదస్సులో మంత్రి పేర్కొన్నారు. అమెరికా ప్రధానంగా భారత్‌తో ఉన్న వాణిజ్య లోటును తగ్గించడంపై దృష్టి పెడుతోందని సీతారామన్ తెలిపారు. ఇందుకోసం సుంకాలు, భారత మార్కెట్‌లో సులభంగా ప్రవేశించడం వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నాయన్నారు. అధికారిక వాణిజ్య చర్చలతో పాటు వాణిజ్య అంతరాలను తగ్గించేందుకు అమెరికా ఇతర మార్గాలను కూడా అన్వేషిస్తోందని ఆమె వెల్లడించారు. దీంతో



ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరే ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారిందన్నారు. భారత్- అమెరికా 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో 2025 ఫిబ్రవరిలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం అధికారిక చర్చలు ప్రారంభించిన విషయం తెలిసిందే.

ఆధార్ పేరు మార్పు నిబంధనలు సులభతరం



ఆధార్ కార్డుదారులు తమ పేర్లలో ఉండే సవరణలు, మార్పులను సులభంగా పూర్తి చేసుకునేందుకు యూఐడీఏఐ కొత్త నిబంధనలను అందుబాటులోకి తెచ్చింది. గత నెలలో జారీ చేసిన ఈ కొత్త విధానం అమలులోకి తెచ్చారు. ఇనిషియల్స్ పొడిగించడం, ఇంటిపేరు మార్చడం, పేర్లలో చిన్న చిన్న స్పెల్లింగ్ తప్పులు సరిదిద్దడం, చుక్కలు తొలగించడం, క్యాపిటల్ అక్షరాల లోపాలను సరిచేయడం వంటి చిన్న మార్పులను ఉచితంగా లేదంటే సరళమైన ఐడెంటిటీ ప్రూఫ్ ఇచ్చి ఆధార్ కేంద్రాల్లో సులభంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. అలాగే, ఎన్‌రోల్‌మెంట్ సమయంలో సిబ్బంది వల్ల జరిగిన డేటా-ఎంట్రీ లోపాలు లేదా ఇంగ్లీషు నుండి ప్రాంతీయ భాషకు అనువాదంలో వచ్చిన తప్పుల సవరణకు సంబంధిత అఫిడవిట్లు సమర్పిస్తే సరిపోతుంది. వివాహం లేదా విడాకుల తర్వాత మహిళలు తమ ఇంటిపేరును మార్చుకోవాలనుకుంటే, ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ డాక్యుమెంట్‌తో పాటు నిబంధనల ప్రకారం అఫిడవిట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. అయితే, పేరును పూర్తిగా మార్చడం లేదా వేరే కొత్త గుర్తింపును పొందడం వంటి పెద్ద మార్పుల కోసం మాత్రం అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌తో పాటు అవసరమైన ధృవీకరణ పత్రాలు స మర్పించడం తప్పనిసరి. సమీపంలోని ఆధార్ సేవా కేంద్రంలో అవసరమైన పత్రాలు, బయోమెట్రిక్‌తో పాటు రూ. 75 రుసుము చెల్లించి ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు...

ఇండిగో విమాన ప్రయాణికులకు షాక్...



విమాన ప్రయాణికులకు ఇండిగో షాక్ ఇచ్చింది. అక్టోబర్ 6, 2026 నుంచి దేశీయ, అంతర్జాతీయ విమానాలపై ఫ్యూయల్ సర్‌చార్జ్‌ను పెంచింది. పెరుగుతున్న ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (యఈ) ధరల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్‌లైన్ వెల్లడించింది. దీంతో ఇండిగోలో ప్రయాణించే వారికి టికెట్ బుకింగ్ సమయంలో గతంతో పోలిస్తే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇండిగో కొత్త ఫ్యూయల్ సర్‌చార్జ్ అక్టోబర్ 6న రాత్రి 12:01 గంటల నుంచి అమల్లోకి వచ్చింది. దేశీయ విమానాల్లో ప్రయాణించే దూరాన్ని బట్టి సర్‌చార్జ్‌ను నిర్ణయించారు. దూరాన్ని బట్టి ఒక్కో ప్రయాణికుడిపై రూ. 100 నుంచి రూ. 350 వరకు అదనపు భారం పడనుంది. 500 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి ఫ్యూయల్ సర్‌చార్జ్ రూ. 375గా ఉంటుంది. 501 నుంచి 1,000 కిలోమీటర్ల దూరానికి రూ. 600, 1,001 నుంచి 1,500 కిలోమీటర్ల వరకు రూ. 900, 1,501 నుంచి 2,000 కిలోమీటర్ల వరకు రూ. 1,150, 2,000 కిలోమీటర్లకు పైబడిన ప్రయాణాలకు రూ. 1,300 ఫ్యూయల్ సర్‌చార్జ్ చెల్లించాల్సి ఉంటుంది. ప్రధాన నగరాల మధ్య ఇండిగో విమాన ప్రయాణాలకు వర్తించే కొత్త ఫ్యూయల్ సర్‌చార్జ్ దూరాన్ని బట్టి మారుతుంది. ఢిల్లీ-ముంబై మార్గంలో సుమారు 1,140 కిలోమీటర్ల దూరానికి ఒక్కో ప్రయాణికుడిపై రూ. 900 సర్‌చార్జ్ ఉంటుంది. గతంతో పోలిస్తే ఇది రూ. 300 పెరిగింది. ఢిల్లీ-బెంగళూరు సుమారు 1,740 కిలోమీటర్లు కావడంతో రూ. 1,150 సర్‌చార్జ్ చెల్లించాలి. ఈ రూట్‌లో పెంపు రూ. 350. ఢిల్లీ-చెన్నై మార్గంలో కూడా సుమారు 1,760 కిలోమీటర్ల దూరానికి రూ. 1,150, అంటే రూ. 350 పెంపు వర్తిస్తుంది. ఢిల్లీ-హైదరాబాద్, ఢిల్లీ-కోల్‌కతా మార్గాల్లో ఒక్కో ప్రయాణికుడిపై రూ. 900 సర్‌చార్జ్ ఉంటుంది. ఈ రెండు రూట్లలో పెంపు రూ. 300. మరోవైపు ముంబై-బెంగళూరు మార్గంలో కొత్త ఫ్యూయల్ సర్‌చార్జ్ రూ. 600, పెంపు రూ. 200. ముంబై-చెన్నైకి రూ. 900, ముంబై-హైదరాబాద్కు రూ. 600, ముంబై-కోల్‌కతాకు రూ. 1,150 చెల్లించాల్సి ఉంటుంది. బెంగళూరు-చెన్నై మార్గం సుమారు 290 కిలోమీటర్లు కావడంతో సర్‌చార్జ్ రూ. 375గా ఉంటుంది. బెంగళూరు-హైదరాబాద్ మార్గానికి కూడా రూ. 375 వర్తిస్తుంది. బెంగళూరు-కోల్‌కతా ప్రయాణానికి రూ. 1,150 ఫ్యూయల్ సర్‌చార్జ్ ఉంటుంది. అలాగే చెన్నై-కోల్‌కతా మార్గంలో రూ. 900, హైదరాబాద్-కోల్‌కతా మార్గంలో రూ. 900 ఫ్యూయల్ సర్‌చార్జ్ చెల్లించాల్సి ఉంటుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. పెరిగిన ఫ్యూయల్ సర్‌చార్జ్ మొత్తం టికెట్ ధరకు అదనంగా చేరుతుంది. అయితే ప్రయాణికుడు చెల్లించే ఫైనల్ టికెట్ ధర కేవలం ఫ్యూయల్ సర్‌చార్జ్‌పై మాత్రమే ఆధారపడదు. ప్రయాణ తేదీ, సీట్ల లభ్యత, బేస్ ఫేర్, పన్నులు, ఇతర ఛార్జీలను బట్టి టికెట్ మొత్తం ధర మారవచ్చు. అందువల్ల ఇండిగోలో విమాన టికెట్ బుక్ చేసుకునే ముందు కేవలం బేస్ ఫేర్‌ను మాత్రమే కాకుండా ఫ్యూయల్ సర్‌చార్జ్, పన్నులు, ఇతర ఛార్జీలు కలిపిన తుది ధరను పరిశీలించడం మంచిది.

సెంట్రల్ అమెరికా పార్లమెంటుకు నికరాగువా గుడ్‌బై..!



మనాగువా: కీలక ప్రాంతీయ సంస్థ అయిన సెంట్రల్ అమెరికా పార్లమెంట్ నుంచి వైదొలుగుతున్నట్లు నికరాగువా ప్రభుత్వం ప్రకటించింది. దేశాధ్యక్షుడు డేనియల్ ఒర్టెగా, సహ అధ్యక్షురాలైన ఆయన భార్య రొసారియో మురిల్లో తమ అధికారాన్ని సుస్థిరం చేసుకుంటున్న తరుణంలో ప్రభుత్వం నుంచి ఈ ప్రకటన వెలువడింది. సెంట్రల్ అమెరికాలో మానవ హక్కులను, ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఆరు దేశాలతో కూడిన సెంట్రల్ అమెరికా పార్లమెంటును ఏర్పాటు చేశారు.ఇందులో గ్వాటెమాల, హోండురస్, పనామా, సెంట్రల్ అమెరికాలో మానవ హక్కులను, ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఆరు దేశాలతో కూడిన సెంట్రల్ అమెరికా పార్లమెంటును ఏర్పాటు చేశారు. పౌర హక్కులను పునరుద్ధరించాలని, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని నికరాగువాను కోరుతూ ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికా స్టేట్స్ (ఓఏసీ) తీర్మానం ఆమోదించిన కొద్దిసేపటికే విదేశాంగ శాఖ నుంచి ఈ ప్రకటన వెలువడింది. దేశ సార్వభౌమాధికారాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు చేపట్టిన చర్యలలో ఇది భాగమేనని నికరాగువా ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని చెప్పింది. నికరాగువా ఇప్పటికే అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి వైదొలిగింది. ఇలాంటి సంస్థలు బయటి వారి జోక్యానికి దోహదపడుతున్నాయని ఒర్టెగా-మురిల్లో ప్రభుత్వం ఆరోపించింది. ఒర్టెగా హయాంలో దేశంలో మానవ హక్కుల రికార్డు దారుణంగా ఉన్నదంటూ వచ్చిన విమర్శల కారణంగా నికరాగువా 2023లో ఓఏసీ నుంచి, గత సంవత్సరం ఐరాస మానవ హక్కుల మండలి నుంచి వైదొలిగింది. విమర్శకులను, అసమ్మతివాదులను లక్ష్యంగా చేసుకోవడానికి జైలు శిక్షలు, హింస, బహిష్కరణలు వంటి చర్యలకు ఒర్టెగా పూనుకుంటున్నారని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపణలు వచ్చాయి.

మార్పులు మేము ఆమోదించలేదు...



న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్నికల సంఘం ఉపయోగిస్తున్న ఫారం?6లో చేసిన మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించలేదని ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. సిఇసి జ్ఞానేష్ కుమార్ సహా ఎన్నికల సంఘం తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఏకపక్షంగా ఉన్నాయంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయమాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సంబంధిత పిటిషన్లపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం, సిఇసి జ్ఞానేష్ కుమార్, ఇతర అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఫారం?6లో మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించిందంటూ ఎన్నికల సంఘం ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో సిజెఐ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "మార్చిన ఫారం?6ను మేము ఆమోదించలేదు. దీనిపై స్పష్టత ఉండాలి. రికార్డులు సమర్పించినప్పుడు ఎవరు ఈ మార్పులు చేశారో పరిశీలిస్తాం" అని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. బీహార్ ఎస్ఐఆర్‌పై మే 2026లో ఇచ్చిన తీర్పులో కొత్తగా మార్చిన ఫారం?6ను సుప్రీంకోర్టు పరిశీలించలేదని కూడా విచారణ సందర్భంగా స్పష్టమైంది. కొత్త ఫారం?6లో తొలిసారి ఓటరుగా నమోదు చేసుకునే వ్యక్తి తాను లేదా తన తల్లిదండ్రులు గత ఎస్ఐఆర్ జాబితాలో ఉన్నారా అనే వివరాలను వెల్లడించాల్సి వస్తోంది. ఈ అదనపు వివరాలను చేర్చడంపై ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పిటిషన్లలో పేర్కొన్నారు.

భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందంపై ఉత్కంఠ.. చివరి ముడులే కీలకం!



భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందం.. చివరి ముడులపై ఉత్కంఠ! చర్చలుతుది దశకు.. కీలక అంశాలపై ఇంకా కొనసాగుతున్న సంప్రదింపులు ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న భారత్--అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చలు కీలక దశకు చేరుకున్నాయి. ఇరుదేశాలు ఒప్పందం దిశగా ముందుకు సాగుతున్నప్పటికీ, కొన్ని ముఖ్యమైన అంశాలపై ఇంకా ఏకాభిప్రాయం కుదరాల్సి ఉంది. దీంతో డీల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మధ్య మిల్వాకీలో జరిగిన చర్చల్లో వాణిజ్య అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. చర్చలు నిర్మాణాత్మకంగా సాగాయని, మిగిలిన అంశాలను పరిష్కరించేందుకు ఇరుపక్షాలు ప్రయత్నిస్తున్నాయని గ్రీర్ తెలిపారు. వెంటనే డీల్ మాత్రం కష్టం చర్చలు చివరి దశకు చేరుకున్నప్పటికీ, ఇప్పటికిప్పుడు ఒప్పందం కుదిరే పరిస్థితి లేదని అమెరికా స్పష్టం చేసింది. పరిష్కరించాల్సిన కొన్ని అంశాలను ఇరుపక్షాలు గుర్తించాయని గ్రీర్ వెల్లడించారు. దీంతో ఒప్పందం దగ్గరలోనే ఉన్నప్పటికీ తుది ప్రకటనకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. మోదీ--ట్రంప్ మరోసారి చర్చ? ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ త్వరలో మరోసారి ఫోన్‌లో మాట్లాడే అవకాశం ఉంది. వాణిజ్య చర్చల్లో సాధించిన పురోగతితో పాటు ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకారంపై నేతలు సమీక్షించే అవకాశం ఉందని గ్రీర్ తెలిపారు. అసలు చిక్కు ఎక్కడ? వాణిజ్య ఒప్పందంలో సుంకాలు, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ యాక్సెస్, పారిశ్రామిక వస్తువులు, వైద్య పరికరాలు, సాంకేతిక ప్రమాణాలు వంటి అంశాలు కీలకంగా ఉన్నాయి.

అమెరికా తన ఉత్పత్తులకు భారత మార్కెట్‌లో మరింత ప్రవేశం కోరుతోంది. ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న భారత్--అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చలు కీలక దశకు చేరుకున్నాయి. ఇరుదేశాలు ఒప్పందం దిశగా ముందుకు సాగుతున్నప్పటికీ, కొన్ని ముఖ్యమైన అంశాలపై ఇంకా ఏకాభిప్రాయం కుదరాల్సి ఉంది. దీంతో డీల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మధ్య మిల్వాకీలో జరిగిన చర్చల్లో వాణిజ్య అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. చర్చలు నిర్మాణాత్మకంగా సాగాయని, మిగిలిన అంశాలను పరిష్కరించేందుకు ఇరుపక్షాలు ప్రయత్నిస్తున్నాయని గ్రీర్ తెలిపారు. వెంటనే డీల్ మాత్రం కష్టం చర్చలు చివరి దశకు చేరుకున్నప్పటికీ, ఇప్పటికిప్పుడు ఒప్పందం కుదిరే పరిస్థితి లేదని అమెరికా స్పష్టం చేసింది.

అర్హులైన నిరుపేద కుటుంబాలకు

వెంటనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

ఆర్మూర్ విలేకరి, నవంబర్ 9(డీకే చాటింపు): దీపావళి పండుగ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం, బహుమతులు అందిం చడం వంటి కార్యక్ర మాలు జరుగుతున్న నేపథ్యంలో, ఇంకా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న వేలాది నిరుపేద కుటుంబాల పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ సయ్యద్ ఆవేజ్ డిమాండ్ చేశారు.గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల జాబితాలో పేర్లు వచ్చినప్పటికీ, లక్కీ డ్రా విధానం కారణంగా ఇళ్లు దక్కకుండా అనేక నిరుపేద కుటుంబాలు మిగిలిపోయాయని ఆయన అన్నారు. సంవత్సరాలుగా సొంత ఇంటి కలతో ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఇప్పటికీ న్యాయం జరగక పోవడం బాధాకర మన్నారు.ఎన్నికల సమయంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఓట్లు అడిగే నాయకులు, ఎన్నికలు ముగిసిన తర్వాతఅదేకుటుంబాల సమస్యలను ఎందుకు పట్టించు కోవడం లేదని సయ్యద్ ఆవేజ్ ప్రశ్నించారు. “ఎన్నికల సమయంలో ప్రతి ఇంటి ఓటు కావాలి.కానీ ఇల్లు ఇవ్వాల్సిన సమయం లో లక్కీ డ్రాఎందుకు?” అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదవాడి సొంత ఇంటి కలను లాటరీ లేదా అదృష్టంపై ఆధార పడేలా చేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.ఇల్లు అనేది పేద కుటుంబా నికి విలాసం కాదు,



గౌరవప్రదమైన జీవితం కోసం అత్యవసరమైన అవసరం అని అన్నారు.డబుల్ బెడ్‌రూమ్ పథకంలో పేరు వచ్చి కూడా ఇల్లు దక్కకుండా మిగిలి పోయిన అర్హులైన నిరుపేద కుటుంబాల వివరాలను ప్రభుత్వం గుర్తించి, వారికి ప్రత్యామ్నాయంగా లేదా ప్రాధాన్యత ప్రాతిపదికన ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరుపేదల సొంత ఇంటి కల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ తన పోరాటాన్ని కొనసాగి స్తుందని సయ్యద్ ఆవేజ్ స్పష్టం చేశారు.

నా భూమిని కబ్జా చేసిన ట్రాన్స్కో పై చర్యలు తీసుకోండి.!

-సీనియర్ జర్నలిస్టు తాడూరి శ్రీమాన్



పెద్దపల్లి: (డీకే చాటింపు)ప్రతినిధి: పెద్దపల్లి మున్సిపల్ రంగంపల్లి సబ్‌స్టేషన్ సర్వే నెంబర్ 235లో గల ప్రభుత్వ స్థలంలో ట్రాన్స్కో విద్యుత్ అధికారులు దురాక్రమణ చేసి అక్రమ గోడ నిర్మాణం చేయడం వల్ల తాను నష్టపోవడమే కాకుండా స్థానిక మున్సిపల్ శాఖకు చెందిన బావి కి సంబంధించిన రహదారి కూడా ఆక్రమించుకోవడంతో పెద్దపల్లి పట్టణ ప్రజలుకూడా నష్టపోయారని సోమవారం ప్రజావాణిలో జర్నలిస్టు శ్రీమన్నారాయణ తనకు జరిగిన అన్యాయంపై కలెక్టర్కు ఫిర్యాదు చేశారు ట్రాన్స్కో వారు నా స్థలమే కాకుండా మున్సిపల్ బావికి చెందిన రహదారిని కూడా ఆక్రమించుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు 1999లో జర్నలిస్టు కోటా కింద నాటి శాసనసభ్యులు ముకుంద రెడ్డి 235 సర్వే నెంబర్లు ఒక గుంట స్థలాన్ని కేటాయించినట్లు శ్రీమన్నారాయణ తెలిపారు అట్టి స్థలములు నాకు ఇందిరమ్మ గృహం మంజూరై మ్యాపింగ్ కాగా ఇల్లు కట్టుకోవడానికి స్థలం మీదికి వెళ్ళగానే రాత్రికి రాత్రి ట్రాన్స్కో అధికారులు గోడ నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు పెద్ద పెళ్లి ఎమ్మార్వో ఆ భూమి శ్రీమన్నారాయణ కు చెందిన దాని విద్యుత్ అధికారులకు చెప్పిన రెవెన్యూ అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తూ గోడ నిర్మాణం చేసి తనకు అన్యాయం చేసినట్లు శ్రీమన్నారాయణ పేర్కొన్నారు పెద్దపల్లి పట్టణ ప్రజలకు వివిధ అవసరాలకు అదే స్థలంలో మునిసిపల్ శాఖ వారు బావి నిర్మాణం చేసి గత 40 సంవత్సరాలుగా ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నప్పటికీ ట్యాంకర్ యజమానులు రాకపోకలకు అంతరాయం కలిగే విధంగా గోడ నిర్మాణం చేపట్టడంపై శ్రీమన్నారాయణ ఆక్షేపించారు వెంటనే ట్రాన్స్కో అధికారులు కట్టిన గోడను కూల్చివేసి యధావిధిగా ట్యాంకర్ నడిచే విధంగా సహకరించాలని కోరారు వాస్తవంగా విద్యుత్ శాఖ వారికి 15 నర గుంటలు స్థలం కేటాయించగా వారు ప్రస్తుతం 24 గంటల స్థలములో అక్రమంగా ఉంటున్నారని తెలిపారు తిరిగి కొత్తగా మున్సిపల్ రహదారిని మరియు నాకు ఇచ్చిన భూమిని కూడా మాకే చెందాలని ఈనెల ఆరవ తేదీ గురువారం అక్రమంగా గోడ నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు ఈ విషయంలో రాజకీయ పార్టీలకు ప్రజలు మున్సిపల్ శాఖ వారు స్థానిక వార్డ్ కౌన్సిలర్లు స్పందించి విద్యుత్ శాఖ వారు నిర్మాణం చేసిన అక్రమ గోడ కూల్చివేసే దశలో స్థానిక ప్రభుత్వ యంత్రాంగం ఒత్తిడి పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు

పార్టీలు మారినా రాజకీయ భవితవ్యం..

విశాఖపట్నం , : నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదునల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదు. జై సమైక్య ఆంధ్ర పేరుతో కొత్త పార్టీ పెట్టినా ప్రయోజనం దక్కలేదు. మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినా అక్కడ కూడా పెద్దగా గుర్తింపు దక్కలేదు. చివరకు ఆయన కాషాయ కండువా కప్పుకుని బీజేపీలో చేరారు. అయినప్పటికీ ఆయన రాజకీయ భవితవ్యం మాత్రం ఇంకా ఎక్కడా మారలేదు. ఆయనకు అపారమైన రాజకీయ అనుభవంతో పాటు మంచి పాలనాదక్షత ఉంది. బలమైన సామాజిక వర్గానికి చెందిన నేతగా మంచి పేరుంది. ఎలాంటి వివాదాలు లేని నాయకుడిగా అందరికీ సుపరిచితులు అయ్యారు. అన్ని అర్హతలు ఉన్నా కూడా ఆయనను రాజకీయ సిరి ఇప్పటివరకు పలకరించలేదు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను అధికారికంగా ప్రకటించింది. ఆ జాబితాలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ఎక్కడా కనిపించలేదు. గవర్నర్లుగా ఎంపికైన వారంతా పూర్తిగా బీజేపీకి చెందిన నాయకులు కావడం ఇక్కడ విశేషం. కిరణ్ కుమార్ రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ నేపథ్యం ఉన్న నేతగా గుర్తింపు పొందారు. కాషాయ పార్టీలో ఆయనను వలస నాయకుడిగా మాత్రమే చూస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వారికే బీజేపీలో అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందనే వాదన ఉంది. రాజ్ భవన్ పదవులు దక్కాలంటే పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా ఒంటబట్టించుకోవాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏపీలో కూడా పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. కేంద్ర పెద్దలు గవర్నర్ల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. కేవలం విధేయత మాత్రమే కాకుండా పార్టీ కోసం చాలాకాలంగా కష్టపడిన వారికే పదవులు దక్కుతున్నాయి. ఈ సమీకరణాల కారణంగానే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ప్రస్తుతం ఎలాంటి కీలకమైన పదవులు దక్కడం లేదు. ఆయన ఎదురుచూపులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.సరిగ్గా ఈ కారణాల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ ప్రయాణానికి కొంత అడ్డుకట్ట పడుతోంది. ఆయన తండ్రి కాలం నుంచి కుటుంబం మొత్తం కాంగ్రెస్ సిద్ధాంతాలకే కట్టుబడి ఉంది. అదే నేపథ్యం కారణంగా బీజేపీలోకి వచ్చినా సరే పార్టీలో అంతరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయనకు 2024 ఎన్నికలలో రాజంపేట లోక్ సభ స్థానం కేటాయించారు. అది ఆయనకు అత్యంత సొంత ఇలాకా అయినప్పటికీ విజయం సాధించలేకపోయారు. రాష్ట్రంలో కూటమి గాలి వీచినా ఆయన ఓటమి పాలు కావడం గమనార్హం. దాంతో పార్టీ పెద్దలకు ఆయన మీద ఉన్న నమ్మకం కొద్దిగా సడలిపోయింది. ఎవరికి ఏ పదవి ఇస్తే ఎంత లాభం ఉంటుందో పార్టీ అధిష్టానం బేరీజు వేసుకుంటుంది. కేవలం బీజేపీ మాత్రమే కాదు ఏ రాజకీయ పార్టీ అయినా ఇదే సూత్రం పాటిస్తుంది. కేవలం పదవులు ఇవ్వడం వల్ల వచ్చే మైలేజ్ ఎంత అనే లెక్కలు చాలా ముఖ్యం. ఈ రాజకీయ లెక్కల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి ఆశించిన స్థాయి గుర్తింపును పొందలేకపోతున్నారు. భవిష్యత్తులో ఆయన ఈ అడ్డంకులను ఎలా దాటుతారనేది చూడాలి.తొలినాళ్లలో కిరణ్ కుమార్ రెడ్డి రాజ్యసభకు వెళ్లాలని తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. పెద్దల సభ ద్వారా నేరుగా కేంద్ర మంత్రి పదవిని దక్కించుకోవాలని ఆయన ప్లాన్ వేసుకున్నారు. అయితే బీజేపీలోని ప్రస్తుత రాజకీయ సమీకరణల దృష్ట్యా ఆ ప్లాన్ వర్కవుట్ కాలేదు. దాంతో ఆయన తన ఆలోచనలను మార్చుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. తనకున్న సీనియారిటీతో పాటు మాజీ సీఎం హోదాను దృష్టిలో పెట్టుకున్నారు. ఈ పదవుల కంటే గవర్నర్ పదవి అయితే చాలా మెరుగని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. అందుకే ప్రస్తుతం ఆయన చూపు పూర్తిగా రాజ్ భవన్ వైపు మాత్రమే నిలిచింది. ఈ కారణంగానే ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు కొద్దిగా దూరంగా ఉంటూ వస్తున్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర పెద్దలతో నిత్యం టచ్‌లో ఉంటూ లాబీయింగ్ చేస్తున్నారు.

వారిపై నీటి బిల్లుల భారం చూడండి



ఆఫీసర్లకు ఉప్పల్ ఎమ్మెల్యే సూచన

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా(డీకే చాటింపు): వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌తో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తన నియోజకవర్గంలోని నీటి సమస్యలపై చర్చించారు. గ్రామకంఠం పరిధిలో ఉన్న పాత గ్రామాలైన కుషాయిగూడ, చెర్లపల్లి, నాచారం, మల్లాపూర్ ప్రాంతాల ప్రజలకు ఇతర ప్రాంతాలతో పోలిస్తే అధిక మొత్తంలో నీటి బిల్లులు వస్తున్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. ఏళ్ల తరబడి నివసిస్తున్న పాత గ్రామాల ప్రజలపై అధిక నీటి బిల్లుల భారం పడకుండా చూడాలని, బిల్లుల విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ వాడకానికి అనుగుణంగా బిల్లులు జారీ చేయాలని కోరారు. ప్రజలపై అనవసర ఆర్థిక భారం



పడకుండా సమస్యను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు.
అంతకుముందు.. అమావాస్య సందర్భంగా..
ఉప్పల్ బాగాయత్‌లోని కాల భైరవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాల భైరవ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్నినో దెబ్బకు భగ్గుమంటున్న మార్కెట్.. జనం విలవిల



హైదరాబాద్ :పండుగల వేళ నిత్యావసరాల ధరలు హడలెత్తిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించిన తీవ్ర ఎల్నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడక జలాశయాలు అడుగంటిపోవడంతో వరి, పప్పుధాన్యాల దిగుబడితో పాటు కూరగాయల ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం మార్కెట్లో తీవ్ర కొరతకు దారితీయడంతో సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి. దీనికి తోడు దసరా పండుగ ప్రయాణాల కోసం ఆర్టీసీ స్పెషల్ బస్సుల పేరిట 50 శాతం అదనపు ఛార్జీలు బాదడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులై తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మ్యూవ్ లు చూడండిదిగుబడి తగ్గడంతో వ్యాపారులు అడ్డగోలుగా రేట్లు పెంచేశారు. గత నెలలో హోల్‌సేల్‌లో కిలో రూ.65 ఉన్న హెచ్ఎంటీ జైశ్రీరాం బియ్యం ఏకంగా రూ.95కి చేరగా, రూ.45 ఉన్న సోనామసూరి రూ.70కి ఎగబాకింది. సెప్టెంబరులో కిలో రూ.76 ఉన్న శనగపప్పు ధర రూ.96కు, రూ.96 ఉన్న పెసరపప్పు రూ.110కి పెరిగాయి. గతంలో నెలకు నిత్యావసరాలు, కూరగాయల కోసం రూ.9,500 ఖర్చయితే, ప్రస్తుతం రూ.12 వేలు దాటుతుండటంతో సగం నెలకే పర్సులు ఖాళీ అయి అప్పులు చేయాల్సి వస్తోందని నగరవాసులు వాపోతున్నారు.నిత్యావసరాలతో పాటు ముడిపదార్థాలు, మెమరీ చిప్‌ల ధరలు పెరగడంతో స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఏసీల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. డిజిటల్‌స్టాక్ గణాంకాల ప్రకారం ఆన్‌లైన్ ల్యాప్‌టాప్‌ల సగటు ధరలు 32 శాతం, ఏసీలు 11 శాతం, స్మార్ట్‌ఫోన్ల ధరలు 7 శాతం పెరిగాయి. పండుగకు సొంతూర్లకు వెళ్దామనుకునే ప్రయాణికులపై ఆర్టీసీ స్పెషల్ బస్సుల పేరుతో 50 శాతం అదనపు ఛార్జీల భారం మోపడంతో పండుగ సంతోషం సగమైపోతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాభావం వల్ల కూరగాయల కొనుగోళ్లు తగ్గి వ్యాపారులు కూడా తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు. రాబోయే 15-20 రోజుల్లో వర్షాలు పడకపోతే ఆహారధాన్యాల ధరలు మరో 10 నుంచి 20 శాతం పెరిగే ప్రమాదముందని వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. పండుగ సీజన్‌లో డిమాండ్ ఏకంగా 30 శాతం వరకు పడిపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సరుకుల అక్రమ నిల్వలను అరికడితేనే ధరలు కొంతైనా అదుపులోకి వస్తాయని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

పోస్తెలతాడును అపహరించేందుకు యత్నించిన వ్యక్తుల అరెస్ట్...



జనగామ / జిల్లా లింగాల ఘనపూర్ నవంబర్ 9డీకే చాటింపు జిల్లా ప్రతినిధి: జనగామ జిల్లా లింగాల ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెల్లుట్ల గ్రామ శివారులో గత నెల 28వ తేదీన పత్తి చేనులో పనిచేస్తున్న మహిళ మెడలోని బంగారు పుస్తెలతాడును అపహరించేందుకు యత్నించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సంబంధిత పోలీసులు తెలిపారు.సోమవారం వారు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్‌లోని చైతన్యపురి ప్రాంతానికి చెందిన గోకారపు ఉపేందర్ (35),పాలమాకుల విష్ణు (20) వీరిద్దరూ కలిసి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనానికి పాల్పడాలని ముందుగా నిర్ణయించుకుని అక్టోబర్ 28 న పల్సర్ ఆర్ ఎస్ 200 మోటార్ సైకిల్‌పై జనగామకు చేరుకుని అనంతరం నెల్లుట్ల గ్రామ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకొని మధ్యాహ్నం సమయంలో నెల్లుట్ల గ్రామ శివారులోని పత్తి చేనులో పనిచేస్తున్న ఒక మహిళను గుర్తించి,ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును అపహరించేందుకు ప్రయత్నించారు.అయితే మహిళ ప్రతిఘటించి గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయినట్లు విచారణలో వెల్లడైంది.పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించి ఈ కేసులో నిందితులను గుర్తించారు.

ఎన్‌హెచ్ 65ఆరు లైన్ల విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్

హైదరాబాద్ (న్యూస్ పల్స్) : హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్?65) విస్తరణకు రంగం సిద్ధమైంది. ఏపీ, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, సరుకు రవాణా వాహనాలకు ఈ జాతీయ రహదారి అత్యంత కీలకం. అయితే, ఈ రహదారిపై రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ల కారణంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా పండుగుల సమయాల్లో హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి చౌటుప్పల్, నల్గొండ, సూర్యాపేట మీదుగా ఆంధ్రప్రదేశ్ వెళ్లే మార్గంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అంతేకాక ఈ రహదారిపై వాహనాల రాకపోకల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రమాదాలుసైతం చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించేందుకు అనుమతి లభించింది. అయితే, రహదారి విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్ అయింది.హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉంది. దీనిని ఆరు లైన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. అయితే, ఈ విస్తరణ పనులు 2027 జనవరి నుంచి ప్రారంభించనున్నట్లు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో సోమవారం ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమై విస్తరణ పనులు, రహదారి భద్రతపై చర్చించారు.రహదారి విస్తరణలో ఆరు ప్రధాన వరుసలతో పాటు సర్వీసు రోడ్లు, జంక్షన్ల మెరుగుదల, సురక్షితంగా రోడ్డు దాటేందుకు అండర్‌పాస్‌లు, అవసరమైన చోట నియంత్రిత ప్రవేశ సదుపాయాలు కీలకంగా మారనున్నాయి. ఇవి పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే ప్రయాణికులతోపాటు సరకు రవాణా రంగానికి కూడా ప్రయోజనం కలగనుంది.

కాక్రోచ్‌లకు దేశం బయట నుంచి ఫుల్ సపోర్ట్

ఢిల్లీ(న్యూస్ పల్స్ : దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుని గందరగోళం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ వెనుక అంతర్జాతీయ శక్తులు పనిచేస్తున్నాయన్న అనుమానాలకు రోజురోజుకూ బలమైన సాక్ష్యాలు లభిస్తున్నాయి. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలలో అల్లర్ల ద్వారా ప్రభుత్వాలను కూల్చివేసి అరాచకం సృష్టించిన కలర్ రివల్యూషన్ మోడల్‌ను ఇప్పుడు భారతదేశంలోనూ ప్రయోగించేందుకు అంతర్జాతీయ స్థాయిలో పెద్ద కుట్ర జరుగుతోందన్న వాదనలు తెరపైకి వస్తున్నాయి. విచిత్రమేమిటంటే.. భారత్‌లో కాక్రోచ్ పార్టీ నిర్వహించే నిరసనలకు క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజల నుంచి కనీన స్పందన గానీ, స్వచ్ఛంద మద్దతు గానీ లభించడం లేదు కానీ విదేశీ గడ్డలనుంచి, విదేశీ లాబీయిస్టుల నుంచి మాత్రం వీరికి అనూహ్యంగా వెల్లువలా సమర్థన లభిస్తుండటం యావత్ దేశాన్ని విస్మయానికి గురిచేస్తోంది.ప్రతీసారీ భారత్‌కు వ్యతిరేకంగా స్వరం వినిపించే భారత సంతతికి చెందిన అమెరికన్ డెమోక్రాట్ నాయకురాలు ప్రమీలా జయపాల్ వంటి విదేశీ రాజకీయ ప్రముఖుల నుంచి మొదలుకొని, భారత చట్టాల ఉల్లంఘనలతో గతంలోనే దేశం నుంచి బహిష్కరణకు గురైన వివాదాస్పద ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వరకు అందరూ కాక్రోచ్ ముఠాకు బాహాటంగా వకాల్తా పుచ్చుకుంటున్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విధించిన ఆంక్షలను మానవ హక్కుల ఉల్లంఘనగా చిత్రీకరిస్తూ ఆమ్నెస్టీ అంతర్జాతీయ వేదికలపై ప్రకటనలు గుప్పించడం, అరెస్టయిన కాక్రోచ్ నాయకులను బేషరతుగా విడుదల చేయాలంటూ డిమాండ్లు చేయడం చూస్తుంటే.. వీరంతా ఒకే విదేశీ స్క్రిప్ట్‌ను పాటిస్తున్నారన్నది తేటతెల్లమవుతోంది. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను వ్యతిరేకించే కొందరు బడా సంపన్నులు, అంతర్జాతీయ డోనర్లు కాక్రోచ్ పార్టీకి, దాని నేత అభిజీత్ దిప్కేకు భారీగా విదేశీ నిధులు సమకూరుస్తున్నారంటూ ప్రముఖ అమెరికన్ గాయని మేరీ మిల్బెన్ ఇటీవల చేసిన ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. నిషేధిత స్వచ్ఛంద సంస్థలు పదేపదే వీరికి అంతర్జాతీ య కవరేజీ ఇస్తుండటం టూల్‌కిట్ రాజకీయాలను స్పష్టంగా రుజువు చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

మరో కేంద్ర మంత్రి రాజీనామా..! కొత్త టీం ఎప్పుడు..?



న్యూఢిల్లీ, (న్యూస్ పల్స్) : కేంద్ర సమాచార ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ హఠాత్తుగా తన పదవితో పాటు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం కలకలం రేపింది. తమిళనాడులో బిజెపి మూలాలను పటిష్టం చేసేందుకు, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పూర్తిస్థాయిలో పనిచేసేందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. సాధారణ రోజు కూలీల కుటుంబం నుంచి వచ్చిన తనకు ప్రధాని మోదీ మంత్రివర్గంలో భాగస్వామ్యం కల్పించడం గొప్ప గౌరవమని, ఇకపై పార్టీ ఆర్గనైజేషన్‌కు తన సమయాన్ని కేటాయిస్తానని ఎక్స్ వదికగా వేసిన పోస్ట్‌లో మురుగన్ స్పష్టం చేశారు.మురుగన్ వైదొలగడం కేవలం ఒక వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదని, రాబోయే రోజుల్లో మోదీ 3.0 సర్కార్‌లో జరగబోయే భారీ మంత్రివర్గ విస్తరణ కు ఇది ప్రధాన సంకేతమని భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కేంద్ర మంత్రివర్గంలో పలు కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాజ్యసభ పదవీకాలం ముగియడంతో కేంద్ర మంత్రులు రవ్‌నీత్ సింగ్ బిట్టూ, జార్జ్ కురియన్ తమ పదవులకు రాజీనామా చేయగా, హర్దీప్ సింగ్ పురీ, బి.ఎల్. వర్మ వంటి సీనియర్లను పార్టీ రాజ్యసభకు పునరుద్ధరించలేదు. మరోవైపు సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రాను దిల్లీ బిజెపి అధ్యక్షుడిగా నియమించడంతో ఒక వ్యక్తికి ఒకే పదవి నిబంధన ప్రకారం ఆయన కూడా మంత్రిపదవి నుంచి తప్పుకోనున్నారు.ఇలా దాదాపు అరడజనుకు పైగా కేంద్ర మంత్రి పదవులు ఖాళీ కావడంతో, ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ స్థాయిలో భారీ రీ-షఫుల్‌కు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే ఏడాది జరగబోయే కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, అలాగే 2029 సార్వత్రిక ఎన్నికల వ్యూహాలకు అనుగుణంగా కేంద్ర క్యాబినెట్‌లో ప్రాంతీయ, సామాజిక సమతుల్యతను దెబ్బతినకుండా చూసేందుకు బిజెపి అగ్రనాయకత్వం కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా తమిళనాడు, కేరళ, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని నింపేలా స్థానిక నాయకులను సంస్థాగత బాధ్యతల్లోకి మళ్లిస్తూ, లోక్‌సభ సభ్యులుగా ఉన్న కొందరు సీనియర్లకు కేంద్రంలో అవకాశం కల్పించవచ్చని ప్రచారం సాగుతోంది.మురుగన్ లాంటి సీనియర్ నేతలను తిరిగి క్షేత్రస్థాయికి పంపి, కేంద్రంలో ఖాళీ అయిన స్థానాలను కొత్త ముఖాలతో భర్తీ చేసేందుకు వీలుగా దిల్లీ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పనితీరును మరింత మెరుగుపరచడంతో పాటు, పార్టీ యంత్రాంగాన్ని రాబోయే ఎన్నికల కోసం సన్నద్ధం చేయడమే లక్ష్యంగా మోదీ-అమిత్ షాల ద్వయం ఈ మంత్రివర్గ విస్తరణ వేదికగా కొత్త వ్యూహాలను అమలు చేయబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు.. కాంగ్రెస్, బీజేపీ భారీ స్కెచ్..



హైదరాబాద్ (న్యూస్ పల్స్) : తెలంగాణలో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమవుతోంది. త్వరలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రభుత్వ పనితీరుకు పట్టభద్రుల తీర్పును మద్దతుగా మలచుకోవడంతో పాటు, రాబోయే రోజుల్లో రాజకీయ ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేసుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకత్వం పావులు కదుపుతోంది.హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ తో పాటు నల్గొండ- వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను ఎలాగైనా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. ఈ ఉద్దేశంతో పార్టీ యంత్రాంగాన్ని ముందస్తుగా అప్రమత్తం చేసింది. మొత్తం 77 మందిని ఇన్‌చార్జ్‌లుగా నియమించి క్షేత్రస్థాయిలో గట్టి పట్టు సాధించేందుకు ప్రణాళిక రచించింది. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 43 మందిని, నల్గొండ- వరంగల్- ఖమ్మం స్థానానికి 34 మంది ఇన్‌చార్జ్‌లను కేటాయించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్న ప్రాంతాల్లో ఆయా ఎమ్మెల్యేలకే ఆ బాధ్యతలు అప్పగించడం ద్వారా క్షేత్రస్థాయిలో నాయకత్వ సమన్వయ లోపం రాకుండా జాగ్రత్త పడ్డారు. ఎమ్మెల్యేలు లేని చోట ఎంపీలు, ఎమ్మెల్సీలకు పగ్గాలు అప్పగించారు. కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల బాధ్యతను అనుముల తిరుపతిరెడ్డికి అప్పగించడం ద్వారా నాయకుల మధ్య జవాబుదారీతనం పెంచే ప్రయత్నం చేశారు.ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఈ రెండు ఎమ్మెల్సీ ఎన్నికలపై అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణ, ఓటర్ల నమోదు ప్రక్రియ, క్షేత్రస్థాయిలో నేతల పనితీరుపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికలను ఎవరూ తేలికగా తీసుకోవద్దని, మొదటి స్థానానికే పూర్తి ప్రాధాన్యం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. మంత్రులు సైతం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆదేశించడం ద్వారా ఈ ఎన్నికలను కాంగ్రెస్ ఎంత సీరియస్‌గా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గెలుపు ఓటములు ప్రధానంగా ఓటర్ల నమోదు ప్రక్రియపైనే ఆధారపడి ఉంటాయి. పట్టభద్రులు పెద్ద ఎత్తున ఓటర్లుగా పేరు నమోదు చేసుకునేలా చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరినీ పోలింగ్ బూత్ వరకు రప్పించడం ప్రస్తుతం కాంగ్రెస్ ముందున్న ప్రధాన సవాల్. ఈ నేపథ్యంలోనే ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నియోజకవర్గాల వారీగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని నేతలను ఆదేశించారు. ఇప్పటికే పార్టీ అభ్యర్థులను ఖరారు చేయడంతో, ప్రచార సమన్వయంపై ఇన్‌చార్జ్‌లు దృష్టిసారించారు.ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల ఫలితాలు రాబోయే రాజకీయ పరిణామాలపై, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో ఉన్న అభిప్రాయానికి అద్దం పడతాయని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. మేధావి వర్గంగా భావించే గ్రాడ్యుయేట్లు ఇచ్చే తీర్పు ప్రభుత్వానికి మరింత నైతిక బలాన్ని చేకూరుస్తుందని అంచనా వేస్తున్నారు. మొత్తానికి.. అధికారంలో ఉన్న జోరును గ్రాడ్యుయేట్ ఎన్నికల్లోనూ ప్రదర్శించి క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్‌లో జోష్ నింపాలని కాంగ్రెస్ వ్యూహరచన చేస్తోంది. ఇన్‌చార్జ్‌ల నియామకం, సీఎం రేవంత్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో హీట్ పెంచుతున్నాయి.

రామచందర్ రావు వైపే మొగ్గు

తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి నడుస్తోంది. రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను బీజేపీ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పార్టీ రాష్ట్ర నాయకత్వం అభ్యర్థుల ఎంపిక కోసం ప్రత్యేకంగా రెండు కమిటీలను రంగంలోకి దించింది. ఈ కమిటీలు ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నాయి. ఇందులో ఒక స్థానానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వైపే మెజారిటీ నేతలు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.ఉమ్మడి జిల్లాల వారీగా పార్టీ కేడర్ మూడ్‌ను అంచనా వేయడానికి బీజేపీ హైకమాండ్ ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం విడివిడిగా రెండు కమిటీలను ఏర్పాటు చేసి మరీ కిందిస్థాయి అభిప్రాయాలను సేకరిస్తోంది. ముఖ్యంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఈ మూడు ఉమ్మడి జిల్లాల కీలక నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి, గెలుపు గుర్రాల ఎంపికపై నేతలు తమ మనసులోని మాటను కమిటీ ముందుంచారు.ఈ అభిప్రాయ సేకరణలో మెజారిటీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత ఎన్.రామచందర్ రావు వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. గతంలో ఇదే స్థానం నుండి ప్రాతినిధ్యం వహించిన అనుభవం, పట్టభద్రులలో ఉన్న మంచి పేరు, లాయర్‌గా ఆయనకున్న ప్రజా మద్దతును నాయకులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. చాలా మంది నేతలు ఆయన పేరును మాత్రమే ప్రధానంగా సూచించినట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన నాయకుడికి మళ్లీ అవకాశం ఇస్తే గెలుపు మరింత సులభమవుతుందని కేడర్ గట్టిగా భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.మరోవైపు.. అభిప్రాయ సేకరణలో అందరూ ఏకాభిప్రాయంతో లేరని సమాచారం. కొంతమంది నాయకులు మాత్రం "పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ కేటాయించినా మాకు అభ్యంతరం లేదు, పార్టీ నిర్ణయమే శిరోధార్యం" అని స్పష్టం చేశారు. మరికొంత మంది మాత్రం ఒకవేళ రామచందర్ రావు కాకపోతే పలానా వ్యక్తికి అవకాశం ఇవ్వాలని ప్రత్యామ్నాయ అభ్యర్థుల పేర్లను సూచించారు. అయితే ఇలా సూచించిన వాళ్ల సంఖ్య చాలా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.ఏది ఏమైనప్పటికీ, మెజారిటీ నాయకుల మద్దతు రామచందర్ రావు వైపు ఉండటంతో బీజేపీ వర్గాల్లో ఆయన పేరే ప్రధానంగా వినిపిస్తోంది. అభిప్రాయ సేకరణ కమిటీలు సేకరించిన ఈ నివేదికను త్వరలోనే రాష్ట్ర నాయకత్వం ద్వారా కేంద్ర పార్టీ అధిష్ఠానానికి నివేదించనున్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానాలను ఎలాగైనా కైవసం చేసుకోవాలని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న తరుణంలో, అధిష్ఠానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

విశాఖ పోర్ట్‌కు అరుదైన ఘనత..



విశాఖపట్నం (న్యూస్ పల్స్) : విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సరుకు నిర్వహణలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. 2026?27 ఆర్థిక సంవత్సరంలో కేవలం 196 రోజుల్లోనే 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును నిర్వహించింది. అక్టోబర్ 13, 2026 నాటికి మొత్తం 50,007,081 టన్నుల కార్గోను నిర్వహించడం ద్వారా ఈ ఘనతని సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత రికార్డుతో పోలిస్తే 17 రోజులు, అంతకుముందు రికార్డుతో పోలిస్తే 28 రోజుల ముందుగానే ఈ ఘనతను సాధించింది. 2025?26 ఆర్థిక సంవత్సరంలో ఇదే మైలురాయిని చేరుకోవడానికి 213 రోజులు, 2024?25లో 224 రోజులు సమయం పట్టిందని పోర్ట్ అధికారులు ప్రకటన జారీ చేశారు.పోర్ట్ ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగాన్ని చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా, ఐఆర్‌టీఎస్, డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరాంజి కోరాటి అభినందించారు. ఇదే స్ఫూర్తితో సమష్టిగా కృషి చేసి, 2026?27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 100 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో నిర్వహణ లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి సూచించారు.13 అక్టోబర్ 2026: 196 రోజుల్లో 50 ఎంఎంటీ కార్గో నిర్వహణ మైలురాయిని అధిగమించింది.7 అక్టోబర్ 2026: 180 రోజుల్లో 45 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.3 సెప్టెంబర్ 2026: 156 రోజుల్లో 40 ఎంఎంటీ కార్గోను నిర్వహించింది.1 సెప్టెంబర్ 2026 ? ఎస్‌పీఎం: బెల్జియం జెండాతో ప్రయాణిస్తున్న నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించింది. 339.50 మీటర్ల పొడవు, 60.04 మీటర్ల వెడల్పు కలిగిన ఈ నౌక ఎస్‌పీఎం బెర్త్ వద్ద బెర్తింగ్ పొందిన అతిపెద్ద ముడి చమురు రవాణా నౌకగా నిలిచింది15 ఆగస్టు 2026: 137 రోజుల్లో 35 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.11 ఆగస్టు 2026 ? ఈక్యూ-1ఏ నౌక నుంచి 36,800 టన్నుల సున్నపురాయిని బల్క్ రూపంలో అన్‌లోడ్ చేసింది.23 జూలై 2026: 114 రోజుల్లో 30 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.3 జూలై 2026 ? 94 రోజుల్లో 25 ఎంఎంటీ కార్గో నిర్వహణ మైలురాయిని చేరుకుంది.జూన్ 2026 ? ఒక క్యాలెండర్ నెలలో అత్యధికంగా 2,158,712 టన్నుల ముడి చమురును అన్‌లోడ్ చేసి రికార్డు సృష్టించింది.14 జూన్ 2026: 76 రోజుల్లో 20 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.5 జూన్ 2026 ? ఈక్యూ-1:నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించింది. 292 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పు కలిగిన ఈ పరిమాణంలోని నౌక ఈక్యూ-1 వద్ద బెర్తింగ్ పొందడం ఇదే తొలిసారి.1 జూన్ 2026 ? ఈక్యూ-1ఏ: 818 నౌక నుంచి 36,010 టన్నుల మాంగనీస్ ఖనిజాన్ని అన్‌లోడ్ చేసింది.మే 2026 ? నెలలో అత్యధికంగా 1,858,169 టన్నుల ముడి చమురును అన్‌లోడ్ చేసింది.11 మే 2026: 41 రోజుల్లో 10 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.25 ఏప్రిల్ 2026 ? ఈక్యూ-1:నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించింది. 260 మీటర్ల పొడవు, 43 మీటర్ల వెడల్పు కలిగిన ఈ నౌకకు బెర్తింగ్ కల్పించడం ద్వారా మరో కీలక మైలురాయిని నమోదు చేసింది.

ఇస్లాంలోకి మారితే బీసీ రిజర్వేషన్ వర్తించదు : సుప్రీంకోర్టు కీలక తీర్పు



న్యూఢిల్లీ : హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారినంత మాత్రాన తమిళనాడులోని బీసీ ముస్లిం (బీసీఎం) రిజర్వేషన్ ప్రయోజనాలు పొందలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ శ్రీ చంద్రశేఖర్‌తో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. హిందూ సామాజిక వ్యవస్థ నుంచి ఇతర మత సామాజిక వ్యవస్థలోకి మారిన వ్యక్తి..గతంలో తనకు ఉన్న సామాజిక వెనుకబాటుతనాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) కింద రిజర్వేషన్ కోరలేరని ధర్మాసనం పేర్కొన్నట్లు బార్ అండ్ బెంచ్ వెల్లడించింది. మత మార్పిడి జరిగినంత మాత్రాన గుర్తింపు పొందిన వెనుకబడిన ముస్లిం సమాజాల్లో ఏదో ఒకదానికి చెందినవారిగా పరిగణించలేమని స్పష్టం చేసింది.తమిళనాడు ప్రభుత్వ ఉత్తర్వు ఏంటి?: 2024 మార్చి 9న తమిళనాడు ప్రభుత్వం ఓ ఉత్తర్వు జారీ చేసింది. వెనుకబడిన తరగతులు (బీసీ), అత్యంత వెనుకబడిన తరగతులు (ఎంబీసీ), డీనోటిఫైడ్ కమ్యూనిటీలు (డీఎనోసీ), షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) చెందినవారు ఇస్లాంలోకి మారితే.. వారికి బీసీ ముస్లిం కేటగిరీలో కమ్యూనిటీ సర్టిఫికెట్లు ఇచ్చి రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించాలని అందులో పేర్కొంది. అయితే, ఈ ఉత్తర్వును మద్రాస్ హైకోర్టు రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించింది. తమిళనాడులో బీసీ ముస్లింలుగా గుర్తించిన ఏడు సమాజాల్లో సభ్యత్వం జన్మ ఆధారంగా నిర్ధారితమవుతుందని, మతం మారడం వల్ల మాత్రమే వాటిలో సభ్యత్వం లభించదని తెలిపింది. ఈ తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ఏడు ముస్లిం సమాజాల అంశంతమిళనాడులో బీసీ ముస్లిం కేటగిరీ కింద అన్సార్, దెక్కనీ ముస్లింలు, దుబేకులా, లబ్బాయిస్ (రోవ్‌థర్, మరక్కాయర్ సహా), మాపిళ్ల, షేక్, సయ్యద్ సమాజాలను గుర్తించారు. హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారినంత మాత్రాన వీటిలో ఏదో ఒక సమాజానికి చెందినవారిగా ధ్రువీకరించలేమని హైకోర్టు పేర్కొంది. ప్రభుత్వం మాత్రం మత మార్పిడి వల్ల సామాజిక, విద్యాపరమైన వెనుకబాటుతనం తొలగిపోదని వాదించింది. రిజర్వేషన్ ప్రయోజనాలు కోల్పోకుండా చూడటమే ఉత్తర్వు ఉద్దేశమని తెలిపింది. కానీ సుప్రీంకోర్టు ఆ వాదనను అంగీకరించలేదు. ఈ కేసు సమీర్ అహ్మద్ అనే వ్యక్తి పిటిషన్‌తో మొదలైంది. ఆయన 2015లో హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారి, లబ్బాయి ముస్లిం సమాజానికి చెందిన వ్యక్తిగా కమ్యూనిటీ సర్టిఫికెట్ కోరారు. అధికారులు దరఖాస్తును తిరస్కరించడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో భాగంగానే తమిళనాడు ప్రభుత్వ ఉత్తర్వుపై న్యాయపోరాటం సాగింది.

సుప్రీంకోర్టు కేసులు క్లియర్ కాగానే 23 స్థానాల్లో ఎన్నికలు



కాకినాడ(న్యూస్ పల్స్): ఏపీలో 123 అర్బన్ లోకల్ బాడీస్ ఉండగా ప్రస్తుతం 10 నగర పంచాయతీలు, 77 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లకు మాత్రమే ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ అయింది. సుప్రీంకోర్టులో కేసుల కారణంగా 4 మున్సిపల్ కార్పొరేషన్లు, 15 మున్సిపాలిటీలు, 4 నగర పంచాయతీలకు ప్రస్తుతం నోటిఫికేషన్ రిలీజ్ కాలేదు. సుప్రీంకోర్టు కేసులు క్లియర్ కాగానే ఆ 23 స్థానాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు ఏపీ ఎలక్షన్ ప్రధాన కమిషనర్. సమీప గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ నడుస్తోంది. ఈ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి కోర్టు నోటీసులు జారీ చేసింది. విలీన ప్రక్రియను నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఇచ్చేందుకు నిరాకరించినప్పటికీ.. ప్రభుత్వం తీసుకునే చర్యలన్నీ తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. అన్ని పిటిషన్లపై నవంబర్ 17న సుప్రీంకోర్టులో తుది విచారణ జరగబోతోంది. న్యాయపరమైన వివాదం కారణంగా ఎన్నికలు నిర్వహించలేని పట్టణ స్థానిక సంస్థల జాబితాలో మొత్తం 23 ప్రాంతాలున్నాయి. వీటిలో రాజమండ్రి, కాకినాడ, మంగళగిరి, శ్రీకాకుళం లాంటి కీలక కార్పొరేషన్లు ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు, ఏలూరు జిల్లాలోని ఒక మున్సిపాలిటీలో ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెంతో పాటు.. ఏలూరు జిల్లా చింతలపూడి మున్సిపాలిటీల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడలేదు. భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో విలీన గ్రామాల ప్రజలు కోర్టును ఆశ్రయించారు. తణుకులో వార్డుల డీలిమిటేషన్ కారణంగా ఎన్నికలు ఆగాయి.రాజమండ్రి కార్పొరేషన్‌కు సంబంధించిన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. విలీన గ్రామాల ప్రజలు రాజమండ్రి కార్పొరేషన్ ఏకపక్ష నిర్ణయాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పిటిషన్ హైకోర్టులో.. విచారణ దశలో ఉన్న కారణంతో ఎన్నికలు తాత్కాలికంగా నిలిపివేశారు. కుశాలపురం పంచాయతీ విలీనంపై గ్రామస్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. శ్రీకాకుళం కార్పొరేషన్ ఎన్నికలు ఆగాయి. 2005 తర్వాత శ్రీకాకుళం మున్సిపాలిటీలో ఎన్నికలు జరగలేదు. 12ఏళ్లుగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో ఎన్నికలు జరగడం లేదు. ఈసారి కూడా వారికి నిరాశే ఎదురైంది. విలీన గ్రామాలు కేసు, వార్డుల విజభన పెండింగ్ ఉండటంతో.. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వలేదు.విజయనగరం జిల్లా రాజాం నగర పంచాయతీలో కోర్టు కేసుల కారణంగా 21ఏళ్లు ఎన్నికలు జరగలేదు. ఇటీవలే విలీన గ్రామాల పిటిషనర్లు కేసు విత్ డ్రా చేసుకోవడంతో ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా.. వార్డుల విభజన పూర్తికాకపోవడంతో.. రాజాంలోనూ ఎన్నికల జరపడం లేదు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మున్సిపాలిటీకి చివరగా 2014లో ఎన్నికలు జరిగాయి. వార్డుల విభజన సరిగా లేదని టీడీపీ నేత కోర్టును ఆశ్రయించడంతో.. గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయినప్పటికీ కోర్టు వివాదం కారణంగా ఎన్నికలు నిర్వహించడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్‌లో ఎన్నికలు ఆగాయి. పల్నాడు జిల్లాలోని నర్సరావుపేట, గుంటూరు జిల్లాలోని పొన్నూరు, బాపట్ల జిల్లాలోని బాపట్ల మున్సిపాలిటీతో పాటు మంగళగిరి కార్పొరేషన్ ఎన్నికలకు బ్రేక్ పడింది. వార్డుల పునర్విభజన, ఓటర్ జాబితా, రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో ఎన్నికలు ఆపారు.కావలి మున్సిపాలిటీ పరిధిలో తమను కలపొద్దు అంటూ కావలి రూరల్ మండలం చౌదరిపాలానికి చెందిన వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు. దీంతో గతంలో ఇక్కడ ఎన్నికలు జరగలేదు. అల్లూరు నగర పంచాయతీ, గూడూరు మున్సిపాలిటీల్లో విలీన గ్రామాల ప్రజలు కోర్టును ఆశ్రయించడంతో రెండుచోట్ల ఎన్నికలు జరగడం లేదు. మార్కాపురం జిల్లా పొదిలి నగర పంచాయతీలోనూ సేమ్ సీన్. విలీన గ్రామాల ప్రజలు కోర్టు మెట్లెక్కడంతో ఎన్నిక ఆగింది. ప్రకాశం జిల్లా కందుకూరు మున్సిపాలిటీలో వార్డుల విభజన ఆలస్యం కావడంతో తొలిదశలో ఎన్నికలు జరపడం లేదు. బి. కొత్తకోట మున్సిపాలిటీపై కోర్ట్ కేసు వెనక్కి తీసుకున్నా.. తుది తీర్పురాకపోవడంతో ఎన్నిక ఆగింది. అన్ని కేసులపై నవంబర్ 17న సుప్రీంకోర్టు విచారణ జరుపుతుండటంతో.. కోర్ట్ కేసు క్లియర్ అయ్యి ఎన్నికలు నిర్వహిస్తారా అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు

రైతుకు కాసుల వర్షం కురిపిస్తున్న పూల పండుగ

జహీరాబాద్, : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పూల మార్కెట్ ప్రస్తుతం పండుగలతో కళకళలాడుతోంది. బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలు వరుసగా రావడంతో పూలకు ఎప్పుడూ లేనంత డిమాండ్ ఏర్పడింది. దీంతో పూల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఆరు నెలలు కష్టపడి పండించిన పూల రైతులకు ఇప్పుడు కాసుల పంట పండుతోంది. బంతి పూలకే ఎక్కువ గిరాకీ..: బతుకమ్మ పండుగ అంటేనే పూల పండుగ. తంగేడు పూలు వాడతారు. ఇందులో బంతి పూలకు అధిక డిమాండ్ ఉంది. పసుపు, ఎరుపు రంగు బంతి పూలు లేనిదే బతుకమ్మ అందంగా కనిపించదు. అందుకే ప్రతి మహిళ బంతి పూల కోసం మార్కెట్ కు వస్తోంది. సాధారణ రోజుల్లో కిలో రూ. 20 నుంచి రూ. 30 కి అమ్మే బంతి పూలు.. ప్రస్తుతం కిలో రూ. 50 నుంచి రూ. 80 వరకు పలుకుతున్నాయి. ఉదయం మార్కెట్ కు వచ్చిన పూలు మధ్యాహ్నానికే అమ్ముడైపోతున్నాయి. చామంతి, గులాబీకి పోటీ..: దసరా, దీపావళి పండుగలకు చామంతి, గులాబీ పూలకు ఎక్కువ డిమాండ్ ఉంది. దేవాలయాల అలంకరణకు, ఇళ్లలో దేవుడి పూజకు, మాలలు కట్టడానికి చామంతి పూలను ఎక్కువగా వాడతారు.బొకేలకు వాడతారు. ప్రస్తుతం మార్కెట్లో చామంతి పూలు కిలో రూ. 120 నుంచి రూ. 150 వరకు అమ్ముతున్నారు. తెల్ల చామంతి పూలకు డిమాండ్ ఎక్కువ ఉండటంతో రూ. 160 వరకు పలుకుతోంది.

ఇక గులాబీ పూలు కిలో రూ. 200 పలుకుతున్నాయి. ఎర్ర గులాబీకి మరింత ధర ఉంది.మార్కెట్లో రద్దీ..: జహీరాబాద్ పూల మార్కెట్లో ఉదయం 4 గంటల నుంచే వ్యాపారం మొదలవుతోంది. న్యాల్కల్, కోహీర్, ఝరాసంగం మండలాల నుంచి రైతులు పూల బుట్టలతో మార్కెట్ కు వస్తున్నారు. ఆడబిడ్డలు బతుకమ్మల కోసం, వ్యాపారులు దుకాణాల అలంకరణ కోసం పూలను కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు చెబుతున్న ప్రకారం.. మరో పది రోజుల పాటు పూలకు ఇదే డిమాండ్ ఉంటుంది. బతుకమ్మ పండుగ ముగిసినా.. దీపావళి వరకు చామంతి, గులాబీ పూలకు గిరాకీ తగ్గదని అంటున్నారు.

హైదరాబాద్ మెట్రో అనాథ!



హైదరాబాద్ : దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ, వ్యాపార హబ్‌గా అంతర్జాతీయ గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం.. మెట్రో రైలు నెట్‌వర్క్ విస్తరణ విషయంలో మాత్రం ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే వెనుకబడిపోతోంది. ఢిల్లీ 390 కిలోమీటర్లకు పైగా ట్రాక్‌తో దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి నగరాలు వేల కోట్ల కేంద్ర నిధులతో తమ రెండో, మూడో దశ పనులను శరవేగంగా పట్టాలెక్కిస్తున్నాయి. కానీ భాగ్యనగరంలో మొదటి దశ 69 కిలోమీటర్ల మేర పూర్తయి ఏళ్లు గడుస్తున్నా, రెండో దశ విస్తరణ మాత్రం ఫైళ్ల దశను దాటి పూర్తిస్థాయిలో పట్టాలెక్కలేదు. కొన్నేళ్లుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 38 వేల కోట్లకు పైగా అంచనాతో 122 కిలోమీటర్ల పైబడిన ఫేజ్-2 డీపీఆర్‌లను కేంద్రానికి సమర్పిస్తున్నప్పటికీ.. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నుంచి రావాల్సిన కీలక ఆమోదాలు, నిధుల భాగస్వామ్యంపై ఏకాభిప్రాయం రావడం లేదు. ఉత్తరాది నగరాల ప్రాజెక్టులకు, మహారాష్ట్ర, గుజరాత్ మెట్రో నెట్‌వర్క్‌లకు కేంద్ర బడ్జెట్‌లలో వేల కోట్ల రూపాయలను కేటాయిస్తున్న మోదీ సర్కార్.. దేశానికే భారీగా పన్నులు చెల్లిస్తున్న హైదరాబాద్ మెట్రో విషయానికి వచ్చేసరికి మాత్రం కొర్రీలు పెడుతూ జాప్యం చేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్‌కు గనక సమగ్రమైన ప్రజా రవాణా మౌలిక సదుపాయాలు అందితే.. అది ముంబై, బెంగళూరులను సైతం వెనక్కి నెట్టి దేశంలోనే అగ్రగామి నగరంగా అవతరిస్తుందన్న వాస్తవం కేంద్ర పెద్దలకు తెలియంది కాదు. తక్కువ జీవన వ్యయం, మెరుగైన శాంతిభద్రతలు, ఐటీ-ఫార్మా రంగాల్లో అపార అవకాశాలు ఉన్న హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను అధిగమించేలా మెట్రో పూర్తయితే అంతర్జాతీయ పెట్టుబడులన్నీ ఇక్కడికే పోటెత్తుతాయి. అందుకే, ఇతర రాష్ట్రాల నగరాల పోటీతత్వాన్ని కాపాడేందుకు హైదరాబాద్‌పై ఆర్థిక, మౌలిక వసతులపరమైన ఆంక్షలు పరోక్షంగా అమలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.రాజకీయ నాయకత్వ బలహీనతలు, కేంద్ర వివక్ష కారణంగా అంతిమంగా నష్టపోతున్నది సామాన్య హైదరాబాద్ పౌరుడే. ట్రాఫిక్ రద్దీతో నిత్యం నరకం చూస్తున్న ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్యులు మెట్రో విస్తరణ కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. కేంద్రం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు కేంద్రం తక్షణమే సంపూర్ణ అనుమతులు మంజూరు చేసి, తన వాటా నిధులను విడుదల చేయాల్సిన చారిత్రక అవసరం ఉంది. లేకపోతే దేశానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న మహానగరానికి అన్యాయం చేసినట్లే అవుతుంది

మొజాంజాహీ మార్కెట్ సమీపంలో 35 అంతస్తుల భవనం



హైదరాబాద్ : హైదరాబాద్ నగర చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచే మొజాంజాహీ మార్కెట్ సమీపంలో 35 అంతస్తుల భారీ ఆకాశహర్మ్యం నిర్మాణానికి అనుమతులు ఇవ్వడంపై తెలంగాణ హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. అబిడ్స్ సమీపంలోని గన్‌ఫౌండ్రీ పరిధిలో మీనాక్షి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టిన మీనాక్షి ఎలీసియా ప్రాజెక్టు చట్టబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. సొసైటీ ఫర్ క్రూసేడ్ అగైనెస్ట్ కరప్షన్ దాఖలు చేసిన ఈ ప్రజాహిత వ్యాజ్యంలో.. 2022 ఆగస్టు 23న జారీ చేసిన భవన నిర్మాణ అనుమతి నిబంధనలకు విరుద్ధంగా ఉందని, అవసరమైన చట్టపరమైన ప్రక్రియలను పాటించకుండానే అధికారులు అనుమతులు ఇచ్చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు.ఈ విచారణ సందర్భంగా భవనం ఎత్తు, నిర్మాణ విస్తీర్ణంపై న్యాయస్థానం ఆరా తీసింది. ఈ ప్రాజెక్టులో 2 సెల్లార్ లెవల్స్, మరో 5 ప్రత్యేక లెవల్స్‌తో పాటు ఏకంగా 35 అంతస్తుల నిర్మాణం జరుగుతోందని తెలియడంతో ధర్మాసనం నివ్వెరపోయింది. శతాబ్దాల చరిత్ర కలిగిన మొజాంజాహీ మార్కెట్ వంటి హెరిటేజ్ నిర్మాణాల పరిసరాల్లో ఇంతటి భారీ ఎత్తుగల కట్టడానికి అధికారులు ఏ ప్రాతిపదికన అనుమతులు మంజూరు చేశారంటూ న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆధునిక ఆకాశహర్మ్యాల వల్ల పురాతన చారిత్రక కట్టడాల ఉనికి కనుమరుగైపోతోందని, హెరిటేజ్ ల్యాండ్‌మార్క్‌లను పూర్తిగా కప్పివేసేలా అధిక అంతస్తుల భవనాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వెనుక హేతుబద్ధత ఏమిటని జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. చారిత్రక ప్రాధాన్యత ఉన్న ప్రాంతాల్లో భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదను కాపాడాల్సిన బాధ్యతను కోర్టు గుర్తుచేసింది.అయితే, డెవలపర్ తరఫున హాజరైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. జీహెచ్ఎంసీ సహా సంబంధిత అన్ని ప్రభుత్వ విభాగాల నుంచి తాము అవసరమైన నిరభ్యంతర పత్రాలు , చట్టబద్ధమైన అనుమతులు తీసుకున్న తర్వాతే పనులు చేపట్టామని స్పష్టం చేశారు. దీనికి ప్రతిగా పిటిషనర్ న్యాయవాది బదులిస్తూ.. బిల్డర్ దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ కేవలం ఆరోపణలను ఖండించడానికి మాత్రమే పరిమితమైందని, ప్రాజెక్టు వల్ల తలెత్తే తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ప్రమాదాలు, నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలపై ఎటువంటి సరైన సమాధానం ఇవ్వలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. అన్ని నిబంధనలు పూర్తిగా నెరవేరే వరకు నిర్మాణంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఇదే సమయంలో, సదరు ప్రాజెక్టుపై ఇలాంటి ఆరోపణలతోనే గతంలో దాఖలైన మరో పిటిషన్ కూడా న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉందని డెవలపర్ కౌన్సిల్ కోర్టుకు తెలియజేస్తూ, ఆ రెండు అంశాలను కలిపి విచారించాలని విజ్ఞప్తి చేశారు. ఆ రెండో పిటిషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి సమగ్ర వాదనలు వినిపించేందుకు పిటిషనర్ తరఫు న్యాయవాది గడువు కోరారు. ఇరుపక్షాల ప్రాథమిక వాదనలను నమోదు చేసుకున్న హైకోర్టు బెంచ్.. ఆ పెండింగ్ కేసు నంబరు, వివరాలను జాబితా చేయాలని ఆదేశిస్తూ, విచారణను వాయిదా వేసింది.

ఓట్ల తొలగింపుపై గల్లీ మౌనం – రోడ్డెక్కని బాధితుల పోరాటాలు



హైదరాబాద్: తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఊహించని రీతిలో రికార్డు స్థాయి ఓట్ల కోతకు దారితీస్తోంది. రాష్ట్రంలో మొత్తం ఉన్న సుమారు 3.38 కోట్ల ఓటర్ల జాబితాలోంచి ఏకంగా 73.39 లక్షల ఓట్లను అంటే దాదాపు 21.7% పైగా తొలి విడత డ్రాఫ్ట్ రోల్‌లోనే తొలగించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మరణించినవారు 9.22 లక్షలు , శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లినవారు 45.18 లక్షలు , అడ్రస్‌లో లేనివారు 11.25 లక్షలు , రెండు చోట్ల ఓట్లు ఉన్నవారు 6.70 లక్షలు అనే వర్గీకరణ కింద ఈ భారీ ఓట్ల తొలగింపు జరిగింది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్, రంగా రెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోనే దాదాపు 40 లక్షలకు పైగా ఓట్లు మాయమయ్యాయి.ఇంత భారీ ఎత్తున ఓట్ల తొలగింపు ప్రక్రియ సాగుతుంటే, ప్రజాస్వామ్యంలో రావాల్సిన స్థాయి ఆందోళన గానీ, ప్రజా ఉద్యమం గానీ క్షేత్రస్థాయిలో కనిపించకపోవడం పొలిటికల్ సర్కిళ్లలోపెద్ద ప్రశ్నగా మారింది. సాధారణంగా ఓటర్ల జాబితాలో కొద్దిపాటి వ్యత్యాసాలు వచ్చినా వీధుల్లో ధర్నాలు చేసే రాజకీయ పార్టీలు.. ఈ ఐదేళ్లలో ఐదో వంతు ఓట్లు 22% గాల్లో కలిసిపోతున్నా వీధి పోరాటాలకు ఎందుకు దిగడం లేదు? ఢిల్లీ స్థాయిలో ప్రతిపక్షాలు, జాతీయ నేతలు నిరసనలు, ప్రెస్ మీట్లు నిర్వహిస్తున్నప్పటికీ, ఆ వేడి తెలంగాణ గల్లీలకు ఎందుకు చేరడం లేదు?ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీ వైఖరిపై ప్రధానంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోఉన్నప్పటికీ, సీఈవోకు వినతిపత్రాలు ఇవ్వడం, బోగస్ ఫారమ్-7 అప్లికేషన్లపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించాలని పోలీసు అధికారులను కలవడానికే పన్ను పరిమితమైంది. నిజమైన ఓటర్లను ప్రజాసమీకరణ ద్వారా వీధుల్లోకి తెచ్చి చైతన్యవంతం చేయడంలో అధికార పార్టీ ఘోరంగా విఫలమైందనే అభిప్రాయం ఉంది.

కేవలం హైదరాబాద్‌లోని ముషీరాబాద్, బహదూర్‌పురా, గోషామహల్ లాంటి నియోజకవర్గాలకే తమ ఫిర్యాదులను పరిమితం చేస్తూ, సచివాలయం, గాంధీ భవన్ గదులకే కాంగ్రెస్ పోరాటం పరిమితమైందనే వ్యాఖ్యలు వినపడుతున్నాయి. తొలగించిన ఈ ఓటర్లు నిజంగా అర్హులైన ప్రతినిధులేనా అనే అనుమానం ఎక్కువగా ఉంది. హైదరాబాద్, దాని చుట్టుపక్కల ఐటీ కారిడార్లలో నివసించే వారిలో అత్యధికులు ఏపీకి చెందిన డబుల్ ఓటర్లు, లేదా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి తిరిగి వెళ్లిపోయిన ఐటీ, వలస కార్మికులు. ఈ ఓటర్లలో మెజారిటీ వర్గం ఎన్నికల రోజున కనీసం పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేసే ఆసక్తి చూపించకపోవడం, లేదా స్వగ్రామాలకు వెళ్లిపోతుండటంతో.. వారి ఓట్లు మాయమైనా సాధారణ ప్రజల్లోనూ, స్థానిక క్యాడర్‌లోనూ ఎలాంటి పట్టింపు కనిపించడం లేదు.వక్కాగా దొంగ ఓట్లను తొలగించడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని భావిస్తున్న స్థానిక ప్రజలు, దీనిని తమ హక్కుల భంగంగా చూడటం లేదు. కేవలం బిఎల్ఓ అధికారులు ఇంటింటికీ రాకుండా ఫంక్షన్ హాళ్లలో కూర్చుని నామమాత్రపు తనిఖీలు చేస్తున్నారని వార్తలు వస్తున్నప్పటికీ, బాధితుడు స్వయంగా స్పందించి ఫారమ్-6 దాఖలు చేసుకునే స్థితిలో లేకపోవడమే ఈ నిశ్శబ్దానికి ప్రధాన కారణం. ఢిల్లీ రాజకీయాల్లో రాజ్యాంగ పరిరక్షణ, ఓట్ చోరీ నినాదాలు ప్రచార ఆయుధాలుగా మారినప్పటికీ, తెలంగాణ క్షేత్రస్థాయిలో ప్రజలు దీనిని ఒక రొటీన్ పరిపాలనా ప్రక్రియగా చూడటమే వ్యత్యాసానికి మూలం. 70 లక్షల ఓట్ల కోత అనేది చిన్న విషయం కాకపోయినప్పటికీ, ప్రజాస్వామ్య హక్కులపై గ్రాస్ రూట్ స్థాయిలో సరైన అవగాహన కల్పించడంలో రాజకీయ పార్టీలు, పౌర సమాజం విఫలమవడమే ఈ నిశ్శబ్దానికి సంకేతం.

రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ ఆధిపత్యం



హైదరాబాద్ (న్యూస్ పల్స్) : ఆంధ్రప్రదేశ్ విడిపోయి 12 ఏళ్లు దాటింది. అయిన రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు మాత్రం ఇప్పటికీ అలాగే ఉండిపోయాయి. ఇవి నిత్యం రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలకు కారణమవుతున్నాయి. తాజాగా రెండు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. అయితే, చంద్రబాబు ప్రతిపాదనపై తెలంగాణలో అనేక సందేహాలు, వ్యతిరేకత వ్యక్తమవుతున్నాయి. చట్టబద్ధంగా రావాల్సిన వాటిని వక్కనపెట్టి, వరస్పరం ఇచ్చిపుచ్చుకోవాలనే చంద్రబాబు ప్రతిపాదనను తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.ఇటీవల జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి చంద్రబాబు ఈ అంశాన్ని ప్రస్తావించారు. పెండింగ్లో ఉన్న విభజన సమస్యల పరిష్కారానికి ఉమ్మడి రాష్ట్ర నాయకత్వం చొరవ చూపాలని ఆయన కోరారు. అయితే, దీనిని తెలంగాణ ప్రభుత్వం కేవలం కాలయాపన కార్యక్రమంగా చూస్తోంది. అంతేకాక, ఏపీకి అనుకూలంగా చట్టాన్ని మార్చే ప్రయత్నంగా అనుమానిస్తోంది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని నిబంధనలను యథాతథంగా అమలు చేయాలని, లొకేషన్ ఆధారంగా ఆస్తుల విభజన జరగాలని తెలంగాణ మొదటి నుంచి స్పష్టం చేస్తోంది.ఈ విభేదాల వెనుక బలమైన రాజకీయ ప్రయోజనాలు దాగున్నాయి. షెడ్యూల్ 9, 10 సంస్థల విభజనలో, అలాగే చట్టంలో ప్రత్యేకంగా పేర్కొనని సంస్థల విషయంలో గతంలోనే తమకు అనుకూలంగా కొన్ని నిర్ణయాలు వచ్చాయని తెలంగాణ వాదిస్తోంది. ఇప్పుడు 'గివ్ అండ్ టేక్' పేరుతో వాటిని తప్పిస్తారని తెలంగాణ అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు.. ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టులకు సంబంధించి పబ్లిక్ డెట్ విభజనలో జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలని విభజన చట్టం స్పష్టం చేసింది. అయితే.. ఏపీ మాత్రం లొకేషన్, యుటిలైజేషన్, జనాభా ప్రాతిపదికన వేర్వేరు పద్ధతులను ప్రతిపాదించిందని తెలంగాణ ఆరోపిస్తోంది.ఈ వివాదం కేవలం అధికారుల స్థాయికే పరిమితం కాకుండా రాజకీయ వేడిని రాజేసింది. కేంద్ర ప్రభుత్వం ఏపీకి అనుకూలంగా ఏకపక్షంగా వ్యవహరించి, తెలంగాణ నుంచి రావాల్సిన మొత్తాన్ని రికవర్ చేయాలని ఆదేశించడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. చట్ట నిబంధనలను దాటి 'గివ్ అండ్ టేక్' ముసుగులో ఏపీ ఆర్థికంగా లబ్ధి పొందాలని చూస్తోందని తెలంగాణ గట్టిగా వాదిస్తోంది.మొత్తంగా చూస్తే.. రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ ఆధిపత్యం, ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం ఈ విభజన అంశాలు మళ్లీ తెరపైకి వస్తున్నాయి. చట్టం ప్రకారం హక్కులను కాపాడుకోవాలని తెలంగాణ భావిస్తోంది. అదే సమయంలో పరస్పర అంగీకార మార్గాలను అన్వేషించాలని ఏపీ ప్రతిపాదిస్తోంది. మరి ఈ ప్రతిష్టంభన రాబోయే రోజుల్లో ఏ రాజకీయ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

సింగరేణిలో వేడెక్కుతున్న రాజకీయం



హైదరాబాద్ (న్యూస్ పల్స్) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి నడుస్తోంది. ఆ తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలకు నగారా మోగనుంది. అయితే ఈ లోపే సింగరేణి కాలరీస్ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు రాజకీయ పార్టీలను అప్రమత్తం చేశాయి. వేలాది మంది కార్మికుల కుటుంబాలు సింగరేణి ఆధారంగా పనిచేస్తున్నారు. ఇలాంటి ఎన్నికల్లో గెలవడం ద్వారా సత్తా చాటాలని రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే వ్యూహాలకు పదును పెడుతున్నాయి.సింగరేణి సంస్థలో సుమారు 40 వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఈ కోల్‌బెల్ట్ ప్రాంతం దాదాపు 13 అసెంబ్లీ స్థానాల పరిధిలో విస్తరించి ఉంది. ఇక్కడి కార్మికులు, వారి కుటుంబాల ప్రభావం ఎన్నికల ఫలితాలపై గట్టిగా ఉంటుంది. అందుకే అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు దీనిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. గతం నుంచి కూడా సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన పార్టీనే ఆయా ప్రాంతాల్లో రాజకీయంగా పైచేయి సాధిస్తుందనే బలమైన నమ్మకం రాజకీయ వర్గాల్లో ఉంది.గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దికాలానికే యూనియన్ ఎన్నికలు జరుగాయి. అయితే ఇప్పుడు రాజకీయ సమీకరణాలు మారాయి. నవంబర్ లేదా డిసెంబర్ నాటికి ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. దీనికి సంబంధించి ఇప్పటికే న్యాయస్థానంలో వివిధ సంఘాలు వేసిన పిటిషన్లపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రభుత్వ వైఖరి, కోర్టు ఉత్తర్వుల ఆధారంగా ఎన్నికల షడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. అందుకే కార్మిక సంఘాలు, రాజకీయ పక్షాలు గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేశాయి.ఎన్నికలు రాబోతున్నాయన్న సంకేతాలు రావడంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు కార్మికులను తమ వైపు తిప్పుకునేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అస్త్రాన్ని ప్రయోగిస్తోంది. కార్మికుల ఓట్లను రాబట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ చర్యలపై దృష్టి సారించింది. కారుణ్య నియామకాలు, డిపెండెంట్ ఉద్యోగాలు, గృహ నిర్మాణాలు, పెండింగ్‌లో ఉన్న సింగరేణి ఇళ్ల పట్టాల సమస్యల పరిష్కారం వంటి హామీలతో కార్మికులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. దసరా పండగవేళ ప్రకటించిన భారీ బోనస్ కూడా తమకు కలిసొస్తుందని నమ్ముతోంది.ఇక.. ప్రతిపక్ష బీఆర్ఎస్ దూకుడు మీదుంది. గల్ఫ్, కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో తమకు మంచి పట్టు ఉందని ఆ పార్టీ నమ్ముతోంది. దాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే అనుబంధ సంఘం అయిన టీబీజీకేఎస్ఆధ్వర్యంలో కార్మిక గర్జనలు, బహిరంగ సభలను నిర్వహిస్తోంది చలో సింగరేణికి పిలుపునిచ్చిన ఆ పార్టీ? సింగరేణి సంస్థలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వంపై ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పాటు బీజేపీ అనుబంధ సంఘాలు అలాగే లెఫ్ట్ పార్టీల అనుబంధ యూనియన్లు కూడా క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. కార్మికుల సమస్యలపై గళం విప్పుతున్నాయి. మంచిర్యాల, చెన్నూరు, రామగుండం వంటి కోల్‌బెల్ట్ ప్రాంతాలు ప్రధాన రాజకీయ పార్టీలకార్యకలాపాలతో హోరెత్తుతున్నాయి.గతంలో సింగరేణి ప్రాంతంలో తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన శక్తులు నేడుతమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. కేవలం వేతన ఒప్పందాలు, బోనస్‌లు మాత్రమే కాకుండా కార్మికుల సర్వతోముఖాభివృద్ధి, ఉద్యోగ భద్రత, జీవన ప్రమానాల మెరుగుదల ఈ ఎన్నికల్లో ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాబోయే రోజుల్లో రానున్న సింగరేణి ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో రాబోయే పరిణామాలకు ఒక దిక్సూచిగా నిలవనున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.

వివాదంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి!



హైదరాబాద్ (న్యూస్ పల్స్) : జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి కుటుంబం , జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మధ్య వివాదం ముదిరింది. వీసీ భార్య సుజనా రెడ్డి తనపై చేసిన ఫిర్యాదులోని ఆరోపణలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గత నెల 8వ తేదీన పోలీస్ స్టేషన్‌లో తనను తిట్టినట్లు, బెదిరించినట్లు సుజనా రెడ్డి చేసిన వాదనలు పూర్తిగా అవాస్తవమని, అసలు ఆమె ఎవరో కూడా తనకు తెలియదని, ఎప్పుడూ చూడలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మక విద్యాసంస్థను వివాదాల్లోకి లాగుతూ తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ వివాదానికి అసలు మూలం వీసీ తీరుపై మహిళా ప్రొఫెసర్లు చేసిన ఫిర్యాదేనని పల్లా రాజేశ్వర్ రెడ్డి వెల్లడించారు. తాను జేఎన్‌టీయూ వీసీకి ఫోన్ చేసినప్పుడు ఆయన బాత్‌రూమ్‌లో ఉండటంతో వేరే వ్యక్తి ఫోన్ ఎత్తి మాట్లాడారని, తాను వీసీతోనే మాట్లాడతానని చెప్పి ఫోన్ పెట్టేసినట్లు తెలిపారు. ఆ తర్వాత వీసీతో మాట్లాడినప్పుడు? సీనియర్ ప్రొఫెసర్లను, ముఖ్యంగా మహిళా ప్రొఫెసర్లను తీవ్ర పదజాలంతో దూషించడానికి కారణమేమిటని తాను నిలదీసినట్లు చెప్పారు. తనపై ఏమైనా కోపం ఉంటే నేరుగా తనను ప్రశ్నించవచ్చు కానీ, మహిళా ఆచార్యుల పట్ల అలా వ్యవహరించడం తప్పు కదా అని అడిగినట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ సంభాషణ సమయంలో తన తప్పును అంగీకరించిన వీసీ కిషన్ కుమార్ రెడ్డి క్షమాపణ కోరారని, తిరుపతి నుంచి తిరిగి వచ్చిన తర్వాత దీనిపై లిఖితపూర్వకంగా లేఖ ఇస్తానని చెప్పారని పల్లా తెలిపారు. అయితే మరుసటి రోజు సాయంత్రం వరకు వీసీ నుంచి ఎలాంటి లేఖ రాకపోవడంతో, బాధితులైన మహిళా ప్రొఫెసర్లు స్వయంగా వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ పరిణామాల నుంచి దృష్టి మళ్లించేందుకే వీసీ తన భార్యను అడ్డుపెట్టుకుని తనపై వ్యతిరేక ఫిర్యాదు చేయించారని ఆయన ఆరోపించారు.మరోవైపు వీసీ కుటుంబం మాత్రం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తమను ఫోన్ ద్వారా బెదిరించారని, తప్పుడు కేసులు పెట్టిస్తానంటూ హెచ్చరించారని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించింది. అయితే ఈ వ్యవహారంలో నిజానిజాలు నిగ్గు తేల్చడానికి పోలీసులు కేవలం ఒకరి మాటలకే పరిమితం కాకుండా, సంబంధిత సీసీటీవీ ఫుటేజీలు, కాల్ రికార్డులు, మహిళా ప్రొఫెసర్లతో వీసీ దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. వర్సిటీ పరువును బజారుకీడ్చేలా సాగుతున్న ఈ పరిణామాలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయ , విద్యావర్గాల్లో కలకలం రేపుతున్నాయి.

చెరుకు రైతుకు గిట్టుబాటు ధర ఏదీ..!?

జహీరాబాద్, : చెరుకు రైతులకు ఈ ఏడాది కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు వర్షాభావంతో దిగుబడి తగ్గిపోగా, మరోవైపు ఎరువులు, కూలీలు, రవాణా ఖర్చులు పెరగడంతో పెట్టుబడి భారంగా మారింది. పంట సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. తమకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని జహీరాబాద్ డివిజన్ చెరుకు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సగానికి పడిపోయిన దిగుబడి.. పెరిగిన ఖర్చులుఈ ఏడాది జూన్, జులై నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో చెరుకు పంట ఎదుగుదలపై ప్రభావం పడిందని రైతులు చెబుతున్నారు. గతంలో ఎకరాకు 45 టన్నుల వరకు దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం 20 నుంచి 25 టన్నులకే పరిమితమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి తగ్గడంతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. చెరుకు సాగులో ఎరువులు, దుక్కి దున్నడం, పంట కోత, రవాణా ఖర్చులు రైతులకు భారంగా మారాయి. కూలీలకు రోజుకు రూ. 500 నుంచి రూ. 600 వరకు చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు. చెరుకును ఫ్యాక్టరీకి తరలించే రవాణా ఖర్చులు కూడా తమపైనే వడుతున్నాయని పేర్కొంటున్నారు. దిగుబడి తగ్గిన సమయంలో ఖర్చులు పెరగడంతో నష్టాలు మరింత ఎక్కువవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.టన్నుకు రూ. 6 వేలు చెల్లించాలని డిమాండ్: చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతులు కోరుతున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి టన్నుకు రూ.5,500 ధర నిర్ణయించాలని, అదనంగా ప్రభుత్వం రూ.500 సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతోపాటు పంట కోత, రవాణా ఖర్చులను ఫ్యాక్టరీ యాజమాన్యాలే భరించాలని కోరుతున్నారు.

ఇలా అయితే అనారోగ్యం వచ్చినట్లే



వేసవి కాలం వచ్చిందంటే చాలు అందరికీ ముందుగా గుర్తొచ్చేది పండ్ల రాజు మామిడి పండు. ఆ రుచికి, సువాసనకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అయితే మామిడి పండ్లను ఆస్వాదించే క్రమంలో మనం చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లు మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. చాలామంది మామిడి పండు తిన్న వెంటనే దాహంగా అనిపించి నీళ్లు తాగుతుంటారు. ఇది చూడటానికి సాధారణ విషయంగా అనిపించినప్పటికీ, శరీరంలోని జీర్ణవ్యవస్థను ఇది తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం రుచి కోసం పండును ఆస్వాదించడమే కాదు, దానిని ఎలా తినాలో కూడా తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మామిడి పండ్లలో చక్కెర శాతం, పీచు పదార్థం అంటే ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలో జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. మనం పండు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల పొట్టలోని జీర్ణరసాలు పలుచబడిపోతాయి. దీనివల్ల మామిడి పండులోని పోషకాలను శరీరం గ్రహించే వేగం మందగిస్తుంది. ఫలితంగా జీర్ణ ప్రక్రియ ఆలస్యమై ఆహారం పొట్టలో అలాగే ఉండిపోయి గ్యాస్ లేదా అసౌకర్యానికి దారితీస్తుంది. అందుకే మామిడి పండు తిన్న తర్వాత కనీసం అరగంట పాటు నీటిని ముట్టుకోకపోవడమే శ్రేయస్కరం. మామిడి పండు తిన్న వెంటనే నీళు తాగడం వల్ల కలిగే ప్రధాన ఇబ్బందుల్లో కడుపు నొప్పి ఇంకా విరేచనాలు ముఖ్యమైనవి. నీరు జీర్ణ ఎంజైమ్‌ల పనితీరును అడ్డుకోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాక పొట్టలో గందరగోళం మొదలవుతుంది. ఇది వికారం లేదా కడుపులో ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారిలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. మామిడి పండులోని ఫ్రక్టోజ్ (సహజ చక్కెర) నీటితో కలిసినప్పుడు బ్యాక్టీరియా చర్య వేగవంతమై ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం కూడా ఉంది. ఆరోగ్యంగా ఉండాలంటే మామిడి పండు తిన్న తర్వాత కనీసం ముప్పై నుండి నలభై నిమిషాల వరకు వేచి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఈ సమయంలో జీర్ణక్రియ సక్రమంగా జరిగి పండులోని విటమిన్లు ఇంకా ఖనిజాలు రక్తంలో కలుస్తాయి. ఆ తర్వాత నీళ్లు తాగడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదు. అలాగే మామిడి పండ్లను రాత్రి పూట కంటే ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం వల్ల అవి మెరుగ్గా జీర్ణమవుతాయి. పండు తినే ముందు దానిని గంట పాటు నీటిలో నానబెట్టడం వల్ల అందులోని వేడి తగ్గి చర్మానికి ఎటువంటి అలర్జీలు రాకుండా ఉంటాయి.

రాత్రి భోజనంలో ఏది తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుంది?

నేటి కాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. తరచుగా మనం చేసే కొన్ని పొరపాట్లు కారణంగా లేనిపోని చిక్కుల్లో పడుతుంటాం. అవి కొన్ని ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యగా రాత్రివేళల్లో భోజనంలో అన్నం, చపాతీలలో ఏది తీసుకుంటే ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో చాలా మందికి సరైన అవగాహన ఉండదు. నేటి కాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. తరచుగా మనం చేసే కొన్ని పొరపాట్లు కారణంగా లేనిపోని చిక్కుల్లో పడుతుంటాం. అవి కొన్ని ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యగా రాత్రివేళల్లో భోజనంలో అన్నం, చపాతీలలో ఏది తీసుకుంటే ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో చాలా మందికి సరైన అవగాహన ఉండదు. చాలా కుటుంబాల్లో చపాతీ, అన్నం లేకుండా భోజనం సంపూర్ణం కాదు. చపాతీ, అన్నం తినేంత వరకు అది భోజనంలా అనిపించదు. కొందరు చపాతీని ఆరోగ్యకరమైనదిగా భావిస్తే, మరికొందరు అన్నం తేలికైనదని, సులభంగా జీర్ణమవుతుందని అనుకుంటారు. ఈ రెండు ఆహారాలలో ఏది సులభంగా జీర్ణమవుతుంది? దేనికి ఎక్కువ సమయం పడుతుంది అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం అన్నం జీర్ణం కావడానికి తక్కువ సమయం పడుతుంది. కానీ చపాతీ తినడం కూడా మంచిదే.

1 నుండి 2 గంటల సమయం పడుతుంది. అన్నంలో అధిక మొత్తంలో పీచుపదార్థం ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. అన్నం శరీరంలోకి ప్రవేశించినప్పుడు త్వరగా గ్లూకోజ్‌గా మారుతుంది. అందుకే అనారోగ్యంతో లేదా బలహీనంగా ఉన్నవారికి తరచుగా అన్నం తినమని సలహా ఇస్తారు.

ఇది కడుపును తేలికగా ఉంచి, తక్షణ శక్తిని అందిస్తుంది. తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది



జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. జీర్ణక్రియకు తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్ మంచిది. మరింత ప్రయోజనకరమైనది. కాబట్టి రాత్రి పూట చపాతీ బదులు బ్రౌన్ రైస్ తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. చపాతీ పగటి వేళల్లో తీసుకుంటే మంచిది.

వెయిట్‌లాస్‌కు మ్యాజిక్ ఫార్ములా...?



అతిగా వ్యాయామం చేయకుండానే బరువును అదుపులో ఉంచుకునే అద్భుత ఫార్ములా '30-30-30'. ఉదయం నిద్రలేచిన అరగంటలో ప్రోటీన్ తీసుకోవడం, ఆపై 30 నిమిషాల వ్యాయామంతో జీవక్రియను వేగవంతం చేసే ఈ సింపుల్ టెక్నిక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. నేటి ఆధునిక జీవనశైలిలో అధిక బరువు అనేది చాలా మందిని వేధిస్తున్న ప్రధాన సమస్య. బరువు తగ్గాలనే ఆత్రుతతో చాలా మంది క్రాష్ డైట్లు పాటించడం, అతిగా వ్యాయామాలు చేయడం లేదా సర్జరీల వైపు మొగ్గు చూపడం వంటివి చేస్తుంటారు. అయితే ఇటువంటి పద్ధతులు శరీరానికి మేలు చేయడం కంటే అనారోగ్య సమస్యలనే ఎక్కువగా తెచ్చిపెడతాయి. బరువు తగ్గడం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని గుర్తించాలి. దీని కోసం ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఆరోగ్యకరమైన పద్ధతిలో పనిచేసే '30-30-30' రూల్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోంది.

ఇది సరళంగా ఉన్నప్పటికీ జీవక్రియపై అద్భుతమైన ప్రభావం చూపుతుంది. ఈ నియమం ప్రకారం.. ఉదయం నిద్రలేచిన 30 నిమిషాల లోపు 30 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలి.

పదే పదే బీపీ పెరుగుతోందా.. ఇలా జరిగితే ప్రాణం ప్రమాదంలో ఉన్నట్లే!



ఈ మధ్య కాలంలో చాలా మంద అధిక రక్తపోటు భారిన పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఈ సమస్య తలెత్తుతుంది. అయితే అసలు బీపీ ఎంత ఉంటే నార్మల్, ఎంత దాటింది అంటే మీ ప్రాణం రిస్క్‌లో ఉన్నట్లో ఇప్పుడు తెలుసుకోండి. అధిక రక్తపోటు కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఒత్తిడి, డిప్రెషన్, అతిగా ఆలోచించడం వలన కొంత మందిలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. అయితే ఒక వ్యక్తికి 120/80ఎఎఱణ ఉంటే అది సాధారణం. కానీ దీనికి మించి ఉంటే అది అధిక రక్తపోటు సమస్యగా గుర్తించి, తప్పకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే కొన్ని సార్లు ఇది అకస్మాత్తుగా 200 దాటే ఛాన్స్ ఉంటుంది. అయితే ఇలా దాటింది అంటే అది తీవ్రమైన అనారోగ్య సమస్యగా గుర్తించాలి. ముఖ్యంగా ఇది మీ శరీరంలో అనేక అవయవాలపై ప్రభావం చూపుతుంది. కొన్ని సార్లు అత్యవసర పరిస్థితిగా కూడా పరిగణించవచ్చు, ఇలానే కొనసాగితే ఇది మరణానికి కూడా దారితీస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అధిక రక్తపోటు అనేది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని అవయవాలపై ప్రభావం చూపుతుంది. కొన్ని సార్లు పక్షవాతానికి కూడా దారితీస్తుందంట. అంతే కాకుండా ఇలా పదే పదే బీపీ పెరిగి, మెదడులోని రక్తనాళాలు చిట్లిపోయి, పక్షవాతం వస్తుంది.

ఆ దాడులతో నాకెలాంటి సంబంధం లేదు...



ఇటీవల ముంబయిలో జరిగిన ఆదాయ పన్ను (ఐటీ) శాఖ దాడులతో తనకెలాంటి సంబంధం లేదని నటి రకుల్ ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. విదేశీ నిధుల మళ్లింపు ఆరోపణలతో తన పరువుకు భంగం కలిగించేలా వస్తున్న వార్తలపై ఆమె మండిపడ్డారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ పెట్టారు. "నేను ఆర్మీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చా. చిత్ర పరిశ్రమలో నాకెలాంటి గాడ్ ఫాదర్లు లేరు. స్వయం కృషితోనే నేనీ స్థాయికి వచ్చా. 20ఏళ్ల వయసు నుంచే క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్న బాధ్యతాయుత పౌరురాల్ని. వ్యక్తిగతంగా కానీ, ఏ నిర్మాణ సంస్థ తరఫున గానీ ఎలాంటి చట్టవిరుద్ధమైన విదేశీ లావాదేవీలు నేను చేయలేదు. దేశంలో కానీ, విదేశాల్లో గానీ నా పేరిట ఎలాంటి బినామీ ఆస్తులు లేవు. ఎవరూ నాకెలాంటి ఆస్తుల్ని బహుమతిగా ఇవ్వలేదు. అలాంటి ఖరీదైన కానుకల్ని స్వీకరించడం నా సూత్రాలకే విరుద్ధం. ఆధారాల్లేని సంచలన వార్తలతో ఇతరుల ప్రతిష్ఠను, జీవితాల్ని దెబ్బ తీయడం సరికాదు" అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు రకుల్.

సీరియల్ కిల్లర్ పాత్రలో ప్రేమలు హీరో

'ప్రేమలు' చిత్రంతో మలయాళంతో పాటు తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు యంగ్ హీరో నస్లేన్. తర్వాత పలు ప్రాజెక్టుల్లో నటించిన ఈ యంగ్ హీరో ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో సూర్య సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. సూర్య ప్రధాన పాత్రలో, 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వంలో రాబోతున్న హై వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'సీన్'. సూర్య కెరీర్‌లో 47వ సినిమాగా రాబోతున్న ఈ మూవీని ఎంతో ప్రతిష్టాత్మంగా తెరకెక్కించే పనిలో ఉన్నాడు డైరెక్టర్. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ రిలీజ్ కాగా.. ఇందులో సూర్య డీఎస్పీ ప్రేమ్ రాజ్‌గా కనిపించిన తీరు ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నెలకొల్పింది. ఇదిలా ఉంటే.. ఈ చిత్రంలో నస్లేన్ ఓ ప్రధాన పాత్రలో నటించబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా నస్లేన్ పాత్రకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది.

ఈ చిత్రంలో నస్లేన్ ప్రతినాయకుడిగా మరియు సీరియల్ కిల్లర్‌గా నటిస్తున్నట్లు సమాచారం. ఒక సీరియల్ కిల్లర్ చుట్టూ, అలాగే ఉల్లాసంగా, కూల్‌గా అండ్ స్టైలిష్‌గా ఉండే పోలీస్ అధికారిగా సూర్య ఆ కిల్లర్‌ను పట్టుకునే విధానం చుట్టూ ఈ సినిమా కథ సాగుతుంది. ఇది పూర్తిగా ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ తరహా చిత్రమని ఓ వార్త వైరల్ అవుతుండగా.. 'సీన్'పై హైప్ మరింత పెరుగుతున్నది.



అలాంటి ప్రచారాలు నాకు నచ్చవు..



టాలీవుడ్ ఇండస్ట్రీలో దశాబ్దాలుగా తన హాస్యంతో ప్రేక్షకులకు వినోదం అందించిన స్టార్ అండ్ సీనియర్ కామెడియన్ బ్రహ్మానందం.. తిరుగులేని క్రేజ్ సొంతం చేసుకుని నెంబర్ 1 స్థానానికి ఎదిగారు. ఇప్పుడు ఏజ్ పెరగడంతో సినిమాలను తగ్గించారు.

అయినప్పటికీ తన అభిమానులకు ఏదోక రూపంలో వినోదాన్ని అందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. రీసెంట్‌గా హాస్యబ్రహ్మ బ్రహ్మానందం తన సంపాదన, డబ్బు విలువ, సహాయం చేసే విధానం గురించి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'డబ్బు సంపాదించడం ఎంత ముఖ్యమో, దాన్ని సరిగ్గా వినియోగించడం కూడా అంతే ముఖ్యం. సినిమా పరిశ్రమలో చాలామంది ఆర్థికంగా చేసిన తప్పులను చూసి, "ఏం చేయకూడదో" నేను నేర్చుకున్నా. అంతే కాదు.. డబ్బు విషయంలో నేను కచ్చితంగా ఉండటాన్ని కొందరు తప్పుగా అర్థం చేసుకోవచ్చు. కానీ అదే ఆర్థిక క్రమశిక్షణ వల్ల దాదాపు 23 మంది పేద ఆడపిల్లల పెళ్లిళ్లు జరిపించగలిగాను. సహాయం చేశామని ఫోటోలు తీసుకుని ప్రచారం చేసుకోవడం నాకు నచ్చదు. 'సంపద అంటే అవసరమైన చోట ఉపయోగపడాలి' అన్న భావనతోనే నేను జీవిస్తాను' అని తెలిపారు. అలాగే, నిజమైన ధనవంతుడు ఎవరు? అనే ప్రశ్నకు 'కోట్ల సంపద ఉన్నా నిద్రలేకపోతే ప్రయోజనం ఏమిటి? రోజంతా కష్టపడి ప్రశాంతంగా నిద్రపోయే వ్యక్తే నా దృష్టిలో నిజమైన కోటీశ్వరుడు' అని హాస్యబ్రహ్మ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

హై వోల్టేజ్ ఎంటర్‌టైనర్‌గా 'కాకా'



డైరెక్టర్ బాబీ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా'. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే షూటింగ్‌లో వేగం పెంచిన టీమ్ వరుస అప్డేట్స్‌తో ఆకట్టుకుంటున్నారు. ఇందులో భాగంగా తాజాగా మేకర్స్ ఇచ్చిన అప్డేట్‌తో సినిమాపై హైప్ మరింత పెరిగింది. కాకా చిత్రంలో బాలీవుడ్ ప్రముఖ దర్శకనటుడు అనురాగ్ కశ్యప్ ఒక కీలకమైన పాత్రలో నటిస్తున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ మేరకు 'కాకా ప్రపంచం ఇప్పుడు ఘోరంగా మారింది.. శక్తివంతమైన కీలక పాత్రలో అనురాగ్ కశ్యప్ నటిస్తున్నారు' అంటూ తెలుపగా.. 'ఏమైనా కాంబినేషనా కాకా.. వెయిటింగ్' అంటూ ఫైర్ ఇమోజీస్ షేర్ చేస్తున్నారు మెగా అభిమానులు. కాగా.. 'కాకా'లో మెగాస్టార్ చిరంజీవి కదిరి కాళీదాస్ పాత్రలో నటిస్తుండగా, అనస్వరా రాజన్, నివేతా పేతురాజ్, సునీల్, గెటప్ శ్రీను, కన్నడ నటి రచిత రామ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com